


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





సంపుటి : 14 | సంచిక : 55 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 23-02-2026 | పేజీలు :12 | వెల :03/-


## మంత్రాలయం రాఘవేంద్రుని సేవలో కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి

●గురువైభవోత్సవాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి కుటుంబం

●కుమారస్వామికి 'రాఘవేంద్ర అనుగ్రహ ప్రశస్తి' పురస్కారం

●మాజీ క్రికెటర్ వెంకటేష్ ప్రసాద్‌కు కూడా సత్కారం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



ప్రఖ్యాత ఆధ్యాత్మిక క్షేత్రం మంత్రాలయంలో కొలువై ఉన్న శ్రీ రాఘవేంద్రస్వామిని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి ఆదివారం దర్శించుకున్నారు. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థ స్వామిజీ ఆహ్వానం మేరకు తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ఆయన, మఠంలో జరుగుతున్న 'శ్రీ గురు వైభవోత్సవాల'లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఘన స్వాగతం ప్రత్యేక పూజలు ముందుగా మంత్రాలయం చేరుకున్న కేంద్ర మిగతా 8 లో ........

## ఏపీలో భారత్ నెట్ అమలు కోసం కేంద్రంతో కీలక ఒప్పందం



అమరావతి, ఫిబ్రవరి 22

గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కీలక సహకార ఒప్పందం కుదిరింది. సుమారు 5 లక్షల గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లకు ఫైబర్ కనెక్షన్లు అందించే లక్ష్యంతో అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్ట్ అమలు చేయనుంది. ఏపీలో ఏబీపీ అమలుకు రూ. 2,432 కోట్ల మేర నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఏబీపీ కోసం ఆంధ్రప్రదేశ్ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. డిజిటల్ భారత్ నిధి - రాష్ట్ర ప్రభుత్వం పరస్పర అంగీకారంతో నిధులు సమకూర్చి ప్రాజెక్టు అమలు చేసేలా చర్యలు చేపట్టింది.సీఎం చంద్రబాబు, కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో డిజిటల్ భారత్ నిధి - ఏపీ ప్రభుత్వం మధ్య ఎంఓయూ కుదిరింది. డిజిటల్ భారత్ నిధి అడ్మినిస్ట్రేటర్ శ్యామల్ మిశ్రా, రాష్ట్ర ఐ అండ్ ఐ శాఖ స్పెషల్ సీఎస్ ఎంటీ కృష్ణబాబు సంతకాలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ ఇన్‌ఫ్రా బలోపేతం, గ్రామ పంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించేలా సహకార ఒప్పందం చేసుకుంది. రైట్ ఆఫ్ వే అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన, క్షేత్ర స్థాయి సమన్వయానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించనుంది.ఏపీ వ్యాప్తంగా 13,426 గ్రామ పంచాయతీలలో ప్రాజెక్టు అమలు చేసేలా ప్రణాళికలు చేసింది. 1,692 ఫేజ్-X పంచాయతీల్లోని నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేయడం, 11,254 ఫేజ్-XXలోని గ్రామాల డిజిటల్ కనెక్టివిటీని పూర్తి చేయడం.. ఇక కొత్తగా ఏర్పడిన 480 గ్రామ పంచాయతీలకు కనెక్టివిటీ ఇచ్చేలా చర్యలు చేపట్టింది.

## పోస్టల్ సేవలు వెలకట్టలేనివి

గుంటూరులో గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనంలో సిఎం

ఉద్యోగులకు త్వరలో ఎలక్ట్రిక్ స్కూటర్లు

కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా



తపాలా ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని, దేశంలో సాంకేతికత పెరిగినా వారి సేవలు కొనసాగుతున్నాయని, వీరిలో ఉన్న మానవత్వం వల్ల ఇప్పటికీ తగిన గుర్తింపు ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గుంటూరులో ఆదివారం డాక్ సేవక్ రాష్ట్ర సమ్మేళన్ (పోస్టుమాస్టర్స్) జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి గ్రామీణ పోస్టు మాస్టర్లు హాజరయ్యారు. కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి సిఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గన్నారు.

## సీఎం చంద్రబాబు పర్యటన ఖరారు



ఉమ్మడి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఖరారైంది. ఈనెల 25న ఆయన వెలిగొండ ప్రాజెక్టును సందర్శించనున్నారు. దోర్నాల మండలం కొత్తూరు వద్ద టన్నెళ్లను పరిశీలించను న్నారు. రూ.456 కోట్లతో జరుగుతున్న ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న జేసీ శ్రీనివాసులు, టీడీపీ వైపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు 25న వెలిగొండ ప్రాజెక్ట్ సందర్శనఉమ్మడి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఖరారైంది. ఈనెల 25న ఆయన వెలిగొండ ప్రాజెక్టును సందర్శించనున్నారు.

## పోలీసులకు లొంగిన దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి

మరో 20 మంది మావోయిస్టులు కూడా..

నేడో, రేపో ప్రకటించనున్న డిజిపి



దేశంలో సిపిఐ (మావోయిస్టు) జాతీయ ప్రధాన కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీతో పాటు మరో కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డిలు ఎట్టకేలకు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయారు. వారితో పాటు మరో 20 మంది మావోయిస్టులు కూడా లొంగిపోయారు. రాష్ట్రానికి చెందిన దాదాపు 17 మంది మావోయిస్టులు మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని, వారు కూడా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని డిజిపి ఇటీవల ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఎస్ఐబికి చెందిన స్పెషల్ ఆపరేషన్ టీం రాష్ట్ర సరిహద్దుల్లో విశ్వసనీయమైన సమాచారంతో జరిపిన ప్రత్యేక ఆపరేషన్ దేవ్‌జీ, రాజిరెడ్డి బృందం లొంగుబాటుకు కారణంగా తెలుస్తోంది. దేవ్‌జీ, మల్లారాజిరెడ్డి బృందం లొంగుబాటుపై ఒకట్రెండ్రోజుల్లో రాష్ట్ర డిజిపి నుంచి అధికారిక ప్రకటన లేదా మీడియా సమావేశం ద్వారా వెల్లడి కావచ్చని తెలుస్తోంది. కాగా మావోయిస్టు అగ్రనేత ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవ్‌జీ లొంగుబాటు వ్యవహారాన్ని కేంద్ర హోం శాఖ సైతం సునిశితంగా పరిశీలిస్తున్నట్టు సమాచారం.

## రుణ మార్కెట్‌లో యుసిబి వాటా స్వల్పమే

తాజా నివేదికలో వెల్లడి



న్యూఢిల్లీ : గడచిన ఐదు సంవత్సరాల కాలంలో పట్టణ సహకార బ్యాంకులు (యుసిబిలు) తమ రుణాలను రెట్టింపు చేశాయి. అయినప్పటికీ భారత రుణ మార్కెట్‌లో వాటి వాటా చాలా స్వల్పంగా..అంటే 1.8 శాతంగానే ఉంది. కొద్ది రోజుల క్రితం విడుదలైన 'సహకార్ ట్రెండ్స్ ఫిబ్రవరి 2026' రెండో ఎడిషన్ ఈ సమాచారాన్ని అందజేసింది. ట్రాన్స్ యూనియన్ సిబిల్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీ, నేషనల్ అర్బన్ కోఆపరేటివ్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా రూపొందించిన నివేదిక ప్రకారం గత సంవత్సరం సెప్టెంబర్ 30వ తేదీ నాటికి యూసీబీల రుణ బకాయిలు రూ.3.4 లక్షల కోట్లు. 2020 సెప్టెంబర్‌లో నమోదైన రుణ బకాయిలు రూ.1.8 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 1.9 రెట్లు అధికం. యుసిబిలు ఇచ్చిన రుణాలు గణనీయంగా పెరిగినప్పటికీ బ్యాంకింగ్ పరిశ్రమ ఇచ్చిన మొత్తం రుణాలలో వీటి వాటా కేవలం 1.8 శాతంగానే ఉంది. ఐదు సంవత్సరాల క్రితం ఈ వాటా 2.2 శాతంగా ఉంది. అంటే మొత్తం బ్యాంకింగ్ రుణాలలో యుసిబి రుణాలు తగ్గిపోతున్నాయన్న మాట.యుసిబిల పనితీరు క్రమేపీ మెరుగుపడుతున్నప్పటికీ రుణ మార్కెట్‌లో మాత్రం అది వేగం పుంజుకోలేకపోతోంది. సంస్థాగత సామర్థ్యం సరిగా లేకపోవడమే దీనికి కారణమని నివేదిక చెబుతోంది. రుణాలకు కారణాన్ని, రుణ పంపిణీ వేగాన్ని అంచనా వేయలేకపోవడం యూసీబీల అభివృద్ధికి అవరోధంగా ఉన్నదని తెలిపింది.

## కొట్ర చౌరస్తా వద్ద హైటెన్షన్



నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని హైదరాబాద్ – శ్రీశైలం ప్రధాన రహదారిపై ఉన్న కొట్ర చౌరస్తావద్ద ఆదివారం హైటెన్షన్ నెలకొంది. జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తో మాట్లాడుతున్న పోలీసు అధికారి. –కుమ్మెర వెళ్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను అరెస్టు చేసేందుకు పోలీసుల మోహరింపు.సీఐలు నాగార్జున, రఘువీర్‌రెడ్డి, ఎస్ఐలు కురుమూర్తి, వీరబాబు, కృష్ణదేవలతో పాటు పలువురు పోలీసులు కొట్ర చౌరస్తా వద్దకు చేరుకున్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి అరుదైన అంతర్జాతీయ ఆహ్వానం



తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. అమెరికాలోని ప్రముఖ విద్యా సంస్థ హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నుంచి అధికారికంగా ఆహ్వానం అందింది. మార్చి 27వ తేదీన హార్వర్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించనున్న ఏఐ పాలసీ సింపోజియంలో పాల్గొని ప్రసంగించేందుకు సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ సింపోజియంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నారు. ఈ వేదికపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను భవిష్యత్ మౌలిక వసతులుగా ఎలా అభివృద్ధి చేయాలి, డేటా సెంటర్లు, ఎనర్జీ సిస్టమ్స్, కంప్యూటింగ్ సామర్థ్యాల పెంపు వంటి అంశాలపై చర్చ జరగనుంది.ఈ కార్యక్రమానికి భారత్ నుంచి ఆహ్వానం అందుకున్న ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి నిలవడం తెలంగాణకు గౌరవకారణంగా ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. తీర్చిదిద్దాలనే అంశంపై చర్చించనున్నాయి.

## శరద్‌పవార్‌కు మళ్లీ అస్వస్థత –ఆస్పత్రికి తరలింపు



నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఎస్పీ అధినేత శరద్ పవార్ మళ్లీ అస్వస్థతకు గురయ్యారు. ఆయనను పుణెలోని రూబీ హాల్ ఆస్పత్రికి తరలించినట్లు పవార్ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. తీవ్రమైన దగ్గు, గొంతు ఇన్‌ఫెక్షన్‌తో ఇటీవలే అస్వస్థతకు గురైన పవార్.. రూబీ హాల్ ఆస్పత్రిలో చికిత్స పొంది వారం క్రితం డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పుడు ఆయన ఆరోగ్యం మళ్లీ క్షీణించడంతో మళ్లీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆయన డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నట్లు వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నారు. పవార్ ఆరోగ్య పరిస్థితి గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా గత కొన్ని రోజులుగా పవార్ అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని ఆయన కుమార్తె, ఎంపీ సుప్రియా సూలే తెలిపారు.

# ఈ నెల 23న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అర్జీలు లో నమోదు చేసుకోవచ్చు.**

**సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



ఈ నెల 23న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు.
అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు.అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 22:**

బడుగు బలహీన వర్గాల ఓట్లతో గెలిచిన పార్టీలు జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో నామినేటెడ్ పదవులలో పాలిస్తున్న పార్టీలు బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ రఘు రాముడు యాదవ్ డిమాండ్ చేశారు. భారత చైతన్య యోజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో విజయవాడ గుంటూరు హైవే లో నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా గల మైదానంలో ఆదివారం బీసీ సింహ గర్జన జరిగిందని రఘు రాముడు పేర్కొన్నారు. బహిరంగ సభకు ఆదివారం ఆత్మకూరు డివిజన్ నుంచి బీసీ నాయకులు బీసీ వై పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ బండారు నాగేశ్వరావు నాయకత్వంలో పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మాదిరిగా ఆంధ్రప్రదేశ్లో కూడా బీసీలంతా ఏకం కావాలని బీసీలకు రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని వారు కోరారు అని రఘురాముడు పేర్కొన్నారు. ప్రభుత్వాలు బీసీల అభివృద్ధి పట్ల చిన్నచూపు చూస్తున్నాయని, మహానుభావులు ఏ లక్ష్యంతో పని చేశారో వారి ఆశయాలను ముందుకు తీసుకొని పోవడం జరుగుతుందని పేర్కొన్నారు 75 సంవత్సరాల నుండి ఓ బీసీల కోసం రాయబడిన 340 ఆర్టికల్ ఎందుకు అమలు కాలేదని ఓబిసి కులా దారిత జనగణన లోనే 52 నుంచి 60 శాతం ఉన్న ఓబీసీల అభివృద్ధి దాగి ఉందని ఈ డబ్ల్యూ ఎస్ 10 శాతం రిజర్వేషన్ అమలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మండలం నుండి బీసీ నాయకులు టీచర్ కృష్ణుడు పాల రాముడు రామసుబ్బయ్య రంగస్వామి తదితరులు పాల్గొన్నారని రఘు రాముడు వివరించారు.

# దేశ ప్రధానమంత్రి మోడీ 131వ మాన్ కి బూత్ కార్యక్రమంలో

**బిజెపి నాయకులు దేశాయ్ గురురాజ్**

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 22**



ఎమ్మిగనూరు నియొజకవర్గం నందవరం మండలకేంద్రం బిజెపి కార్యలయంలో మన భారత దేశ ప్రదానమంత్రివర్యులు మోడి 131 వ మన్ కి బాత్ కార్యకమంలో బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ ఈ కార్యక్రమంలో మోర్చ మాజీ మండలాద్యక్షులు కె శివ, బిజెపి సినియర్ నాయకులు టీవి మెకానిక్ శ్రీనివాసులు, బిజెపి మైనారిటీ నాయకులు ఆటో సుభాన్, మినల్ల, గని, రజక బిజెపి నాయకులు చాకలి హనుమన్న, కాసిం, బిజెపి సోసియల్ మీడియ కన్వినర్ దండు వీరేష్ పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు కవుల మహాసభల ప్రతినిధి ఎం.ఎండి.రఫీ కి ఘన సత్కారం

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**






పొట్లూరి హరికృష్ణ అధ్యక్షతన "ప్రపంచ తెలుగు కవుల మహాసభలు " విజయవాడ. తుమ్మలపల్లి కళాక్షేత్రములో " ప్రపంచంలో కవిత్వం -- కవిత్వమే ప్రపంచం " అనే నినాదముతో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు కవులు,రచయితలు నేటి సమాజానికి మంచి రచనలు చేయాలన్నారు. ఇలాంటి మహాసభలలో కవులు,వారి కళలను,వెలికి తీసి ప్రోత్సహించడం, మా బాధ్యత, మా ఆశయము, ఉద్దేశమన్నారు. భవిష్యత్తులో కవులు, రచయితలకు ప్రోత్సాహక బహుమతులతో సత్కరిస్తామన్నారు. కవిత్వం మానవ వికాసానికి, సమాజ వికాసానికి,సాహిత్యము సృజన చేస్తుందన్నారు.ముఖ్య అతిథి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలుగు భాషలో మాట్లాడి, తెలుగు భాషను గౌరవిస్తూ మానసిక ఆనందాన్ని పొందాలి. మన తెలుగు భాష మానవుని రెండు కండ్లని, పర భాష కళ్ళజోడు లాంటిది అని అభివర్ణించారు. ప్రభుత్వాలు జి ఒ లు, కోర్టుల తీర్పులు, అన్ని పోటీ పరీక్షలను, తెలుగు భాషలో, ప్రాంతీయ భాషలలో నిర్వహించాలన్నారు. తెలుగు భాష సౌందర్యాన్ని, జాతి ఔన్నత్యాన్ని గౌరవిస్తూ రచనలు చేయాలన్నారు. తెలుగు భాషకు ప్రపంచంలో మంచి గుర్తింపు ఉంది అన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలను, ఆధ్యాత్మికతలను తెలియజేసి దిక్సూచి లాంటిదే . కృత్రిమ మేధస్సులో తెలుగు భాష పాత్ర ప్రాధాన్యత పెంచాలన్నారు. "కంప్యూటర్ విజ్ఞానం కంటే మానవుని మేధస్సు గొప్పదని" వివరించారు. మమ్మీ, డాడీ లను గౌరవిస్తూ అమ్మ, నాన్నలను ప్రేమించాలన్నారు.విశిష్ట అతిథి రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ కోటేశ్వరరావు కవులు, రచయితలు ప్రస్తుత సమాజానికి ఉపయోగపడే పుస్తకాలను రాయాలన్నారు. పుస్తకాలను గ్రంథాలయాలకు అందజేసి సమాజాభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. "గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని "తెలియజేశారు. ప్రముఖ వైద్యులు,కవి,రచయిత ఉమా మల్లేశ్వర్ కవులు నేటి యువతకు నూతన వరవడిని సృష్టించే విధంగా కవిత్వము ఉండాలన్నారు. నేటి సమాజానికి, భావితరాలకు శాశ్వతంగా ఉండే రచనలు చేయాలన్నారు. ఇందుమతి కవయిత్రులు కవి సమ్మేళనాలలో పాల్గొంటూ, మహాసభలలో వారు గలాన్ని విప్పాలన్నారు. కవయిత్రి మొల్ల ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నంద్యాల పట్టణ గణిత శాస్త్ర అధ్యాపకులు, రచయిత ఎం.ఎండి. రఫీ కవి సమ్మేళనం నిర్వహిస్తూ పత్రికలకు వ్యాసాలు రాస్తూ తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ప్రపంచ తెలుగు కవుల మహాసభలలో ప్రతినిధిగా పాల్గొని కృత్రిమ మేధస్సులో-- తెలుగు భాష పాత్ర కవితా శీర్షికను రాగయుక్తంగా వినిపించి కవులందరినీ, శ్రోతలను అలరింప చేశారు. ప్రతినిధి ఎం ఎం డి.రఫీ ని పొట్లూరి హరికృష్ణ, ప్రముఖ డాక్టర్ ఉమామహేశ్వర్, ఇందుమతి శాలువా మెమొంటో ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ వ్యవసాయ శాస్త్రవేత్త రవీంద్రనాథ్, దీవి హైగ్రీవాచార్యులు, అబ్దుల్ సమ్మద్, శ్రీనివాసమూర్తి, డాక్టర్,, కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సాహితీవేత్తలు, సాహితీ ప్రియులు అభినందించారు. విజయవాడ, ప్రపంచ తెలుగు కావున మహాసభలలో ఘన సత్కారం పొందడం నంద్యాల సాహితీ వేత్తల సంతోషము వెలకట్టలేనిది గా భావిస్తున్నామన్నారు.

# తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహణ

**జిల్లా రెవెన్యూ అధికారి డి. రాము నాయక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





ఉయ్యాలవాడ నరసింహారెడ్డి త్యాగం యువతకు స్ఫూర్తిదాయకమని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని జిల్లా రెవెన్యూ అధికారి డి. రాము నాయక్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్వాతంత్ర్య సమరయోధుల్లో ఒకరైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతి కార్యక్రమ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారు 1806 నవంబర్ 24న నంద్యాల జిల్లాలోని రూపనగుడి గ్రామంలో జన్మించారన్నారు. 1857 తొలి భారత స్వాతంత్ర్య సమరానికి పదేళ్ల ముందుగానే, 1846 సంవత్సరంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ దోపిడీ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం ప్రారంభించిన వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిన్నారు. ఆయన తిరుగుబాటు 1847 ఫిబ్రవరి 22న ఆయన వీరమరణంతో ముగిసినా, స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రేరణగా నిలిచిందన్నారు. 1846లో కోయిలకుంట్ల ఖజానాపై దాడి చేసి బ్రిటిష్ అధికారాన్ని సవాలు చేసారని తెలిపారు. రుద్రవరం వెళ్లే దారిలో ఒక అటవీ అధికారిని హతమార్చిన ఘటన బ్రిటిష్ సర్కార్‌ను కుదిపేసిందన్నారు. అనంతరం బ్రిటిష్ సైన్యం ఆయన కుటుంబ సభ్యులను బంధించగా, వారిని రక్షించేందుకు నల్లమల అటవీ ప్రాంతానికి నరసింహారెడ్డి వెళ్లారన్నారు. చివరికి కోయిలకుంట్లలో అరెస్టై, 1847 ఫిబ్రవరి 22న ఆయనను ఉరితీశారన్నారు. బ్రిటిష్ పాలకులు సంప్రదాయ వ్యవసాయ వ్యవస్థలో చేసిన మార్పులు, అధిక పన్నుల విధానం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశాయన్నారు. బ్రిటిష్ వారికి నేరుగా పన్ను చెల్లించడానికి నిరాకరించిన నరసింహారెడ్డి, తన పెన్షన్ విషయమై పంపిన వినతిపత్రానికి కోయిలకుంట్ల తహశీల్దార్ అవమానకరంగా స్పందించడం కూడా తిరుగుబాటుకు దారితీసిందని డిఆర్ఓ తెలిపారు.

# సీపీఐ పోరాటాల ఫలితం బుక్కాపురం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు

**సీపీఐ బృందానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హామీ.**

**పల్లె వెలుగు మహానంది.**



మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో ఇళ్ల స్థలాల కోసం సీపీఐ దశాబ్దాలుగా చేస్తున్న నిరంతర పోరాటాలకు ఫలితం లభించింది. అర్హులైన నిరుపేదలందరికీ తక్షణమే న్యాయం చేస్తామని శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు. బుక్కాపురం గ్రామ పొలిమేరలోని సర్వే నంబర్ 26-1, 30లలో ఉన్న సుమారు 2.50 ఎకరాల ప్రభుత్వ భూమిని నిరుపేదలకు కేటాయించాలని కోరుతూ సీపీఐ జిల్లా ప్రతినిధి బృందం శనివారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ, బుక్కాపురం పేదల సొంత ఇంటి కల కోసం సీపీఐ నిరంతరం ఆందోళనలు చేస్తూనే ఉందన్నారు. గతంలో 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ప్రస్తుత ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవతో ఇదే సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూమిని లేఅవుట్ చేసి, అర్హులైన పేదలకు 'డి-పట్టాలు' పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అయితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా పేదలు ఇళ్లు నిర్మించుకోకుండా అడ్డంకులు సృష్టించిందని, పేదలకు దక్కాల్సిన భూమిని పంపిణీ చేయకుండా కాలయాపన చేసిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. సీపీఐ నాయకుల వినతిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, పేదలకు న్యాయం చేసే విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. గత నెల 30వ తేదీన మహానంది తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలోనే తాను అధికారులకు కఠిన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. పేదలకు గతంలో కేటాయించిన ప్రభుత్వ భూములను ఇతరులు ఆక్రమించుకోవడం తగదని, అక్రమాలకు తావులేకుండా నిరుపేదలకే ఆ స్థలాలు దక్కాలని అధికారులను ఆదేశించినట్లు వివరించారు. సీపీఐ పోరాటాలను గుర్తించి స్పందించిన ఎమ్మెల్యే, రెవెన్యూ యంత్రాంగం తక్షణమే స్పందించి గుర్తించిన 75 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ భూములను ఇళ్ల స్థలాలకై కేటాయిస్తూ తగిన ఉత్తర్వులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదలకు న్యాయం జరిగే వరకు సీపీఐ పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సుంకయ్య, మోటా రాముడు, పార్టీ నాయకులు మురళీధర్, సీపీఐ ఆత్మకూరు మండల కార్యదర్శి టి. ప్రతాప్, మహానంది మండల కార్యదర్శి ఆర్. సామేలు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న, సహాయ కార్యదర్శి పి. రాజు, రాజేశ్వరయ్య, సీపీఐ అబ్బీపురం శాఖ కార్యదర్శి లక్ష్మయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మహానంది మండల కార్యదర్శి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి రామేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న టీడీపీ యువ నాయకులు మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి





పల్లె వెలుగు -డోన్

తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి ఆదివారం పలు సామాజిక, ఆధ్యాత్మిక మరియు శుభ కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు. గంగమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ డోన్ మండలం, ధర్మవరం పంచాయతీ పరిధిలోని కోట్లవారి పల్లెలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో గౌతమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గంగపుత్ర సంఘం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు మేళతాళాలతో, సాంప్రదాయబద్ధంగా ఘనస్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అదేవిదంగా డోన్ పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసముంటున్న రామకృష్ణాపురం దిలీప్ చక్రవర్తి నూతనంగా నిర్మించుకున్న గృహ ప్రవేశ మహోత్సవానికి గౌతమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపి, నూతన గృహం సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కర్నూలులోని బైరెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన అనుష మరియు జగదీష్ల వివాహ వేడుకకు ఆయన హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించి, వారికి వివాహ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడకు చేరుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

# గడివేముల, నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్





**ముందస్తు నేర నియంత్రణలో భాగంగా కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్స్ నిర్వహణ.**

**ప్రజల భద్రత, రక్షణే లక్ష్యం.**

**చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నేర నియంత్రణ ప్రజల భద్రత, రక్షణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నేటి తెల్లవారుజామున గడివేముల పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యత్మక గ్రామమైన పెసరవాయి నందు మరియు నంద్యాల పట్టణ కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బయటిపేట నందు ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి మరియు సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి మరియు వారి సిబ్బంది సహాయంతో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారు మరియు అనుమానితుల ఇళ్లలో సోదాలు చేయడంతో పాటు ముఖ్య ప్రదేశాలలో వాహనాల తనిఖీలు నిర్వహించడం ద్వారా సరైన ధ్రువపత్రాలు లేని పలు వాహనాలను మరియు చట్ట వ్యతిరేకంగా విక్రయిస్తున్న మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ప్రధాన ఉద్దేశ్యం నేరాలను ముందస్తుగా అరికట్టి, ప్రజల రక్షణ,భద్రతా వాతావరణాన్ని బలోపేతం చేయడం. ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడమే ముఖ్య లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. అనంతరం గ్రామ/వార్డు ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి మరియు రోడ్డు ప్రమాదాలు నివారణకు తీసుకోవలసిన చర్యలు, మహిళలు చిన్నపిల్లలపై జరిగే నేరాలపై అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని,ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసు వారిని సంప్రదించాలని,మీ ప్రాంతాలలో అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసు వారికే సమాచారం అందించాలని, ఏదైనా అత్యవసర సమయంలో పోలీస్ వారి సహాయం కొరకు 112/100 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని తెలియజేశారు.

# నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు




పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి మరియు ఎం ఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డీఎస్పీ లు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1857 నాటి మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధానికి పదేళ్ళ ముందే, బ్రిటిషు దుష్టపాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అన్నారు. రాయలసీమలో రాయలకాలం నుండి పాలెగాళ్ళు ప్రముఖమైన స్థానిక నాయకులుగా ఉండేవారు.అట్లాంటి వారిలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఒకరు అని తెలిపారు. బ్రిటిష్ పాలకులు పాలెగాళ్ల వ్యవస్థను రద్దుచేసి భారతీయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలని చూసినప్పుడు నరసింహారెడ్డి సింహంలా గర్జించారు. కోయిలకుంట్ల ఖజానా వద్ద జరిగిన అవమానాన్ని సహించక, తన పరిధిలోని 66 గ్రామాల ప్రజల సంక్షేమం కోసం ఆంగ్లేయులపై యుద్ధం ప్రకటించిన ధీశాలి ఆయన అన్నారు. రాయలసీమ గడ్డపై స్వేచ్ఛా వాయువుల కోసం పోరాడి 1847లో ఆయన వీరమరణం పొందినా, ఆయన సాహసం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని పేర్కొన్నారు. “దేశభక్తి, అంకితభావం కలిగిన ఇలాంటి వీరుల చరిత్రను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలతో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్ లు బాబు, మంజునాథ్, సురేష్ బాబు ఆర్ ఎస్ ఐ లు కాళీ శ్రీ చరణ్ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ కొత్తూరు సుబ్బరాయునిలో ఆదివారం విశేష పూజలు

**ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**

పల్లె వెలుగు పాణ్యం.



పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

# గీటురాయి రమజాన్ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

పల్లె వెలుగు నంద్యాల రూరల్.






ప్రతి రమజాను మాసంలో తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో విలువైన వ్యాసాలతో కథనాలతో గీటురాయి ప్రత్యేక సంచిక విడుదల చేయడం ఆనువాయితి. ఈ నేపథ్యంలో స్థానిక నంద్యాల క్రాంతి రేఖ గ్రంధాలయంలో జమాఆతె ఇస్లామి స్థానిక అధ్యక్షులు అబ్దుల్ సమద్ గీటురాయి రమజాన్ ప్రత్యేక సంచిక ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ రచయితలు రమజాన్ ప్రాశస్త్యాన్ని తెలిపే విలువైన వ్యాసాలు, కథలు ఈ సంచికలో ఉన్నాయని, పాఠకులు రమజాన్ మాసాన్ని ఆస్వాదించుటకు ఈ పత్రిక ఉపయుక్తంగా ఉంటుందన్నారు. 78 పేజీలు గల ఈ సంచిక కేవలం రు.30/- అన్నారు. ఈ కార్యక్రమంలో జనాబ్ టివి ముస్తఫా, ఫయాజ్, యూనూస్, షఫీ, ఎస్ఐఒ అబ్దుల్లాహ్,ఖాజా గీటురాయి అయూబ్ తదితరులు పాల్గొన్నారు. మీ కాపి కోసం నంద్యాలలో జి జైనుల్లాహ్ (8985291341) ని సంప్రదించగలరు.

# పూజారి వారి పెండ్లి పిలుపు కార్యక్రమంలో

**కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం**

నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 22



నందవరం మండలం కనకవీడు గ్రామంలోని మాల నాగప్ప కుమారుడు దుర్గాప్ప వెడ్స్“ పద్మ వివాహ వేడుకలకు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ దేవ సహాయం ఎమ్మిగనూరు కెవిపిఎస్ మండల నాయకులు సుమాల ఆంతోని , కలుగొట్ల రాజా రమేష్ , సుమాల రాజు , ఎస్ తిమ్మన్న , గుంటప్ప, కలుగోట్ల రంగన్న, మునుస్వామి వివాహ వేడుకల్లో వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి కి అభివందనాలు తెలిపిన ఏ.జి.పి. రషీదుల్లా



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 22

ఈరోజు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ పి. రషీదుల్లా మరియు న్యాయవాదులు స్థానిక ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ని తన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని ఎమ్మిగనూరు కు సబ్ కోర్టు ఎస్టాబ్లిష్మెంట్ కోసం ఫైనాన్స్ అప్రూవల్ మరియు గోనెగండ్ల కోర్ట్ జూరిడిక్షన్ (పరిది)ఎమ్మిగనూరు కోర్ట్ జూరిసడిక్షన్ లో కలపాలని ఏజీపీ ఎమ్మిగనూరు న్యాయవాదులు కోరడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటన్నింటినీ తప్పకుండా పరిష్కరిస్తానని న్యాయవాదులకు హామీ ఇచ్చారు అదేవిధంగా ఈ సమస్యను ప్రస్తుతం జరిగే అసెంబ్లీ సమావేశాల్లో, ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , న్యాయశాఖ మంత్రి చీవీణ ఫారూక్ ఫైనాన్స్ మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను కచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగినది దీంతో న్యాయవాదులు సమస్యను పరిష్కరిస్తున్నందువల్ల సంతృప్తి చెంది ఆయనకు న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు, ఎమ్మెల్యే ని కలిసిన వారిలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఏజీపీ రషీదుల్లా, రామకృష్ణ నాయుడు, సుజుకియా, సోమన్న, ప్రసాదు, పి మాబు, దిల్షాద్ అలీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అమ్మ ఆదరిస్తుంది మర్రి వటవృక్షం నీడనిస్తుంది

**వంద సంవత్సరాలు దాటిన వటవృక్షం**

దొర్నిపాడు ఫిబ్రవరి 22 పల్లె వెలుగు న్యూస్



భూమి మీద చరాచర జీవరాసులు జీవిస్తున్నట్లే ఈ భూమి మీద అనేక రకాల మొక్కలు మొలిచి పండ్లు కాయలను నీడను ఇస్తున్నాయి, కానీ అన్ని చెట్లల్లోకెల్లా మర్రిచెట్టు ఊడలు భారీ మహా వటవృక్షంల విస్తరించి పశు పక్షాదులకు జంతువులు, మనుషులను , అమ్మల ఆదరించిగాలి వాన ను సైతం తట్టుకొని నీడనిచ్చి కాపాడుతుంది,అనడానికి నిలువెత్తు నిదర్శనం ఈవ్రట వృక్షమే, మండల కేంద్రమైన దొర్నిపాడు కేసీ కెనాల్ కట్ట సమీపంలో కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద వంద సంవత్సరాలు పైబడిన మర్రిచెట్టు ఎందరికో నిలువ నీడనిస్తూ కాపాడుతుంది, ఈ విధంగా మనుషులకు జంతువులకు,పశుపక్షాదులకుమేలు చేసే వృక్షాలను నరకకుండా వనసంపదను పెంచుకుంటే మానవాళికి ఎంతో ఉపయోగపడుతుంది.

## నేడు ఇంటర్ ప్రధమ పరీక్షలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 22:

బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ పరీక్షలు సోమవారం నాటి నుండి జరగనున్నాయి. మొదటిరోజు 349 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాస్తారని,ఇందుకు సంబంధించి కళాశాల యాజమాన్యం అన్ని ఏర్పాట్లను చేసింది. ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా జరిగేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా మురళీమోహన్ గౌడ్ వ్యవహరిస్తారని తెలుస్తోంది.

## దేశంలోనే అత్యంత విప్లవాత్మక పథకం

**ప్రతి ఇల్లు సోలార్ పవర్ స్టేషన్ -మాన్వి దేవేంద్రప్ప**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్.**



ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 22

ఆదోని పట్టణం నందు ఇందు సోలార్ ఏజెన్సీ వారి ఆహ్వానం మేరకు ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరై ఇందు సోలార్ వారి కార్యాలయం ను ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మాన్వి దేవేంద్రప్ప గారు...ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సోలార్ ద్వారా ప్రతి ఇల్లు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారనుంది. ఇది దేశంలోనే కాక, ప్రపంచంలోనూ విప్లవాత్మకమైన పథకం...ప్రతి కుటుంబం తమ అవసరాలకు వాడుకున్న తర్వాత మిగిలిన సోలార్ విద్యుత్తును రాష్ట్ర విద్యుత్ సంస్థలకు అమ్మవచ్చు. దీని ద్వారా సంవత్సరానికి ఒక కుటుంబానికి 14 వేల రూపాయల వరకు ఆదా అవుతుందని అంచనా. కనీసం 1,086 యూనిట్లు (యూనిట్కు 2.57చొప్పున) అమ్మితే 4,0005,000 రూపాయలు ఆదాయం వస్తుంది...–కరెంటు బిల్లులు కట్టాల్సిన పని లేకుండా, మిగిలిన డబ్బును పిల్లల చదువులు, వైద్య అవసరాలకు వినియోగించుకోవచ్చు... విద్యుత్ సంస్థలు ఇకపై ప్రజలకు డబ్బులు చెల్లించే విధంగా మహిళల ఆర్థిక బలోపేతం కోసం ఈ పథకం రూపొందించాం. ఈ కార్యక్రమంలో హిందూ సోలార్ మేనేజ్మెంట్ పి సురేష్ టెక్నీషియన్ పి విరేష్, నాయక్, సీనియర్ జర్నలిస్టు హంస వాయిస్ డివిజన్ ఇంచార్జ్, టిడిపి సీనియర్ నాయకుడు మహేష్ యాదవ్, చిన్న హరవనం నాగరాజు నెటెకల్ దాదా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన బుట్టా నీలకంఠ

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 22

ఎమ్మిగనూరు మండల పరిధిలోని కలుగొట్ల గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ శ్రీ బి రామలింగప్ప, బి రామాంజినమ్మ జేష్ఠ పుత్రుడు చి " బి లక్ష్మన్న వివాహం కలుగొట్ల గ్రామంలో శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో అంగరంగ వైభవంగా, సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరిగింది. ఈ శుభసందర్భానికి ముఖ్య అతిథిగా బుట్టా ఫౌండేషన్ అధినేత, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక భర్త, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు శ్రీ బనవాసి బిసిరెడ్డి సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి నందవరం మండల కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్ , ఎమ్మిగనూరు పట్టణ మునిసిపల్ వైస్ చైర్మన్ మరియు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు నాయుడు , పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీ కరే రాము నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కలుగట్ల గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అబ్రహం ఉరుకుందు , నాగరాజు ఉపేంద్ర ,గోనెగండ్ల మండల గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గంజహళ్లి ముల్ల రఫీక్ , తిమ్మాపురం డా. వీరాంజనేయులు మిట్ట సోమాపురం సర్పంచ్ నరసింహులు ,నేరుడుప్పాల కె హుసేనప్ప , కె పవన్ , కె జనార్ధన్ కనకవీడు శివ , మాచ్



మాన్ దొడ్డి నాయకులు కపీటి శ్రీనివాసులు పోస్ట్ శ్రీనివాసులు , ఎమ్మిగనూరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు నాయక్ యండి షరీఫ్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సగిలేరు ఒడ్డున ఉన్న ఎస్పీజి పరిశుద్ధ పేతురుపౌలు దేవాలయానికి కాలినడకన భక్తుల యాత్ర

కలసపాడు ఫిబ్రవరి 22 (పల్లె వెలుగు)

స్థానిక సగిలేరు ఒడ్డున ఉన్న ఎస్పీజి పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయాన్ని నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం తోడెండ్లపల్లి గ్రామానికి చెందిన భక్తులు ఆదివారం కాలినడకన వచ్చి సందర్శించారు. లెంట్ దినాలను పురస్కరించుకొని చర్చిలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి చరిత్ర వ్రతులను ఉపాధ్యాయుడు కారు.జె.ప్రవీణ్ కుమార్ భక్తులకు వివరించారు. కార్యక్రమంలో రెవరెండ్ సింగమల ఆశిష్ గాబ్రియేల్, రెవరెండ్ అక్కిదాసరి జాన్సన్, బత్తుల కిషోర్, పెద్దిటి సైమన్, కలసపాటి రత్నరాజు, పబ్బతి ప్రసన్న, నాగదాసరి రవి క్రీస్తుదారి, కారు.జె.ప్రవీణ్, పల్లవోలు ప్రభు కుమార్, బండి జాషువ, నాగదాసరి అరుణ్ పాల్గొన్నారు. అలాగే గతంలో చర్చి గురువుగా సేవలందించిన కీ.శే. నొస్సం శామ్యూల్ బాబు గారి కుమారులు ఆర్థర్, నవమణి, కుమార్తెలు మరియు తోడెండ్లపల్లి విశ్వాసులు వినయ్, కార్తీక్, ధనరాజ్, యోహాన్, శ్రీకాంత్, షాలేం, కిషోర్, గాబ్రియేల్, రమేష్, శిఖామణి, వరయయ్య, యోసేబు, యోహాను, మనోహర్, మల్లయ్య, ఇన్మన్ యూత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లెంట్ దినాల ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు



భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంతర్జాతీయ ఫిడే రేటింగ్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం

**బహుమతులు అందజేసిన డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ.**

**మొదటి మూడు స్థానాలలో నిలిచిన ఆర్నవ్ అగర్వాల్, రామనాథ్ బాలసుబ్రమణ్యం, మణి భారతి.**

**రెండు రోజులపాటు జరిగిన టోర్నమెంట్ లో వివిధ రాష్ట్రాలు, తెలుగు రాష్ట్రాల జిల్లాల నుండి 300 మంది పైగా పాల్గొన్న క్రీడాకారులు.**

**విజేతలకు 3 లక్ష రూపాయల నగదు బహుమతులు,ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు అందచేత.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో శని, ఆది వారాలలో నంద్యాల రామకృష్ణ పీజీ కళాశాల ప్రాంగణంలో జరిగిన అంతర్జాతీయ ఫిడే రేటింగ్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన,నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన బహుమతి ప్రదానోత్సవం లో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా క్రీడాభారతి అధ్యక్ష కార్యదర్శులు శాంతినికేతన్ విద్యాసంస్థల సుధాకర్, నిమ్మకాయల సుధాకర్, నంద్యాల లయన్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్ అతిథులుగా పాల్గొని వివిధ వయసు కేటగిరీలలో విజేతలకు 3 లక్ష రూపాయల నగదు బహుమతులు, ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఉత్తరప్రదేశ్ కి చెందిన ఆర్నవ్ అగర్వాల్ 30 వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన తమిళనాడుకు చెందిన రామనాథ్ బాలసుబ్రమణ్యం 20వేల రూపాయలు,తృతీయ స్థానంలో నిలిచిన తమిళనాడుకు చెందిన మణి భారతి 15 వేల రూపాయల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో అంతర్జాతీయ రేటింగ్ టోర్నమెంట్ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.విద్యార్థులను చదువుతోపాటు క్రీడలలో ప్రోత్సహించాలని విద్యాసంస్థలను, తల్లిదండ్రులను కోరారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గెలిచినవారు నిరంతర సాధన ద్వారా భవిష్యత్తులో విజయాలు సాధించాలని, ఓటమి చెందిన వారు తమ పొరపాట్లను సరిదిద్దుకొని నిరంతర కృషిచేసి భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. నంద్యాల జిల్లా క్రీడాభారతి అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ చెస్ క్రీడ పట్ల బాలలలో ఆసక్తి పెరగడం



అభినందనీయమన్నారు. జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో వివిధ రాష్ట్రాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ఉన్న వివిధ జిల్లాల నుండి 300 మంది పైగా క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ర్యక్రమంలో కామినేని పల్లె సర్పంచ్ నరసింహారెడ్డి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ ఆర్బిటర్ చంద్రమౌళి,చీఫ్ ఆర్బిటర్ ఫణి కుమార్,డిప్యూటీ చీఫ్ ఆర్బిటర్ మణికంఠ, కర్నూలు జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు రాకేష్ రెడ్డి, ప్రకాశం జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు కొండారెడ్డి,నంద్యాల జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి, టోర్నమెంట్ నిర్వాహకురాలు సుజాత, ఎన్.ఆర్.జి చెస్ అకాడమీ వైస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, రామకృష్ణ పీజీ కళాశాల ప్రో టీమ్ సభ్యులు,క్రీడాకారులు, కోచ్ లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయునిలో అతిథి వసతి గృహ నిర్మాణమునకు 2 లక్షలు విరాళం

**ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.**

పల్లె వెలుగు పాణ్యం.





ప్రముఖ శైవక్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న అతిథి వసతి గృహ నిర్మాణమునకు 2 లక్షల నూటా పదహారు రూపాయలు ఆదివారం భక్తులు విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీకి చెందిన ఆర్వేటి నాగయ్య శెట్టి ధర్మపత్ని హిరన్మయి సుమాంజలి కుమారుడు కొడుకు డాక్టర్ సాయి దినేష్, డాక్టర్ పవిత్ర లు, వారికి స్వామి వారి ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 2,00,116/- లు విరాళంగా సమర్పించారు. వారికి ఆలయ మర్యాదతో అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి ప్రసాదము, స్వామివారి చిత్రపటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, నారాయణ శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, దాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలు క్రీడలతో జీవిత సత్యాలు తెలుసుకుంటారు







**శ్రీ సంకల్ప్ పాఠశాలలో ఘనంగా జరిగిన వార్షిక క్రీడా దినోత్సవం- బ్లేజింగ్ రాకెట్స్-2026.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నేటి బాలలు క్రీడలతో జీవిత సత్యాలు తెలుసుకుంటారు తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ లో శ్రీ సంకల్ప్ పాఠశాలలో వార్షిక క్రీడా దినోత్సవం – బ్లేజింగ్ రాకెట్స్–2026 కు సంబంధించి కార్యక్రమం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ,శ్రీ సంకల్ప్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ ,వారి సతీమణి రమ్యా రెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ దివ్యకోషి , పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి సాదర సత్కారం అనంతరం వారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గావించి క్రీడోత్సవాన్ని ప్రారంభించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని, శారీరక మానసిక దృఢత్వాన్ని చేకూర్చే లక్ష్యంతో ఈ క్రీడా వేడుకలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. క్రీడలు విద్యతోపాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని పాఠశాల చైర్మన్ సుధాకర్ సందేశం ఇచ్చారు. క్రీడోత్సవం ప్రారంభంలో భాగంగా విద్యార్థులు ఆకర్షణీయమైన మార్చ్ ఫాస్ట్, స్కేటింగ్, డ్రమ్స్ వాయిద్యాలతో చూపరుల దృష్టిని ఆకర్షించారు. స్వాగత నృత్యం, క్రీడా నృత్యం, మ్యూజిక్, చీరా డ్యాన్స్, హవాలా హోప్ డాన్స్ లు అందరినీ అలరించాయి. కరాటే, యోగా, ఎరోబిక్స్, ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రాంగణమంతా క్రీడా వస్తువుల చిత్రాలతో, ప్రపంచ ప్రసిద్ధికెక్కిన క్రీడాకారుల చిత్రాలతో, అందమైన క్రీడా రంగవల్లులతో శోభాయమానంగా కనువిందు చేసింది. తదనంతరం విద్యార్థుల విభాగాల వారీగా వివిధ రకాల క్రీడా పోటీలు కబడ్డీ, కోకో, వాలీబాల్, బాస్కెట్ బాల్, లాంగ్ జంప్, హై జంప్ లతో పాటు వివిధ రకాల వినోద క్రీడలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పోటా పోటీగా రాణించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నేటి బాలలు క్రీడల ద్వారా ఎన్నో జీవిత సత్యాలను తెలుసుకుంటారని, గెలుపు కోసం శ్రమించడం, ఓటమిని అంగీకరించడం వంటి జీవిత పాఠాలను విద్యార్థి గ్రహిస్తాడని తెలిపారు . ప్రీ ప్రైమరీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మధ్య విభిన్న క్రీడా పోటీలను నిర్వహించటం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ క్రీడోత్సవం రెండు రోజులపాటు కొనసాగుతుందని అనగా 22 న ప్రారంభమైప్రారంభమై 23 న ముగుస్తుందని, క్రీడాపోటీలలో విజేతలైన ప్రతి ఒక్కరికీ బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుందని పాఠశాల యాజమాన్యం వారు తెలిపారు. ఈ కార్యక్రమం 12 వార్డ్ కౌన్సెలర్ కండె శామ్ సుందర్ లాల్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్ ఇసాక్ వలి , వికాస్ వలి, ఉత్తేజ్ , హుస్సేన్ భాష, అభ్యుదయ వలి, ఆవాజ్ కమిటీ నంద్యాల అధ్యక్షులు బాబుల్లా , బుగ్గ రాముడు, గోవిందు నాయదు, జోషఫ్ మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు..

# ఉత్సాహంగా హ్యాపీ సండే కార్యక్రమం









**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ప్రజల్లో ఆరోగ్యం, ఆనందాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం హ్యాపీ సండే కార్యక్రమాన్ని పునఃప్రారంభించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. ఆదివారం కొండారెడ్డి బురుజు వద్దనున్న పార్కులో తొలి హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్యాన్స్, యోగా, జానపద గీతాలు, చెస్, కబడ్డీ, సంగీతనృత్య ప్రదర్శనలు నిర్వహించి ఉద్యవన సందర్శకుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. హ్యాపీ సండే కార్యక్రమం ద్వారా అన్ని వయస్సుల వారిలో ఆరోగ్యంపై అవగాహన పెంపుతో పాటు సామాజిక సౌహార్దం బలపడుతుందని పేర్కొన్నారు. నగర ప్రజలు ప్రతి నెలా 2వ, 4వ ఆదివారాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, ఎం.పవన్, డిఈఈ క్రిష్ణలత, పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# “శాలరీ కాలిక్యులేటర్” పేరుతో కొత్త సైబర్ మోసాలు

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



ఎనిమిదో వేతన సంఘం నేపథ్యంలో జీతాల పెరుగుదల పై చర్చలు జరుగుతున్న వేళ , సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులతో మోసాలకు పాల్పడుతున్నారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు , పెన్షనర్లను లక్ష్యంగా చేసుకుని “8వ సీపీసీ శాలరీ కాలిక్యులేటర్” లేదా పేరుతో వాట్సాప్ సందేశాలు పంపుతూ మోసగాళ్లు అమాయక ప్రజలను వలలో వేస్తున్నారన్నారు. జీతం ఎంత పెరుగుతుందో అంచనా వేసి చెబుతామని చెప్పి, ఏపీకే ఫైల్‌ను జతచేస్తున్నారన్నారు. ఆ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేసిన వెంటనే, వినియోగదారుల మొబైల్ ఫోన్‌లోని వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఎస్ఎంఎస్‌లు, ఓటీపీలు సైబర్ నేరగాళ్లకు చేరిపోతాయన్నారు. తద్వారా బాధితుల బ్యాంకు ఖాతాల నుండి నగదు అక్రమంగా బదిలీ చేస్తున్న సంఘటనలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇలాంటి మోసాల పై పలు చోట్ల కేసులు నమోదైనట్లు కర్నూలు ఎస్పీ తెలిపారు. కొందరు అప్రమత్తత లేకపోవడం వల్ల మోసాలకు గురవుతున్నారన్నారు. కర్నూలు ఎస్పీ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. తెలియని నంబర్ల నుండి వచ్చే లింకులు, ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయవద్దు. వంటి పేర్లతో వచ్చే యాప్‌లను ఇన్‌స్టాల్ చేయవద్దు. బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోవద్దు. అనుమానాస్పద సందేశాలను వెంటనే డిలీట్ చేయండి. ఎవరైనా మోసానికి గురైనట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేయాలి లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలి. ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# పేదలకు కొండంత అండ సిఎం సహాయనిధి

**పల్లె వెలుగు**



-నిడదవోలు నిరుపేదల ఆరోగ్య భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం నిడదవోలులోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు రూ.9,45,512 విలువైన చెక్కులు, ఎల్ఒసి పత్రాలను ఆయన పంపిణీ చేశారు. అందులో 25 మందికి రూ.28,83,778 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను, ఒకరికి రూ.61,734 విలువైన ఎల్ఒసి పత్రాన్ని మంత్రి దుర్గేష్ అందజేశారు. నిడదవోలు నియోజకవర్గంలో ఇప్పటివరకూ సిఎంఆర్ఎఫ్, ఎల్ఒసి మరియు ప్రత్యేక ఆర్థిక సాయం కింద మొత్తం 635 మందికి రూ.4,85,87,498 లబ్ధి చేకూర్చామని వెల్లడించారు.

# స్కూల్ ఆయాలు, మిడ్ డే మీల్స్ సిబ్బంది జీతాలు పెంచాలి ఏఐటీయూసీ డిమాండ్

**కొలిమిగుండ్ల విలేకరి పల్లె వెలుగు న్యూస్ రిపోర్టర్ మహేష్ :-**



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ ఆయాలు మరియు మిడ్ డే మీల్స్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ యూనియన్ కొలిమిగుండ్ల మండల అధ్యక్షుడు మహేష్ డిమాండ్ చేశారు. తక్కువ వేతనాలతో ఈ సిబ్బంది కుటుంబాలను పోషించడం కష్టసాధ్యమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోజూ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కష్టపడి విద్యార్థులకు పోషకాహారం సిద్ధం చేసి అందిస్తున్నప్పటికీ వారికి లభిస్తున్న జీతాలు జీవన వ్యయాలకు సరిపోవడం లేదనితెలిపారు. పెరుగుతున్న ధరలు, గ్యాస్, నిత్యావసర వస్తువుల ఖర్చులు అధికమవుతున్న నేపథ్యంలో ప్రస్తుత వేతనాలతో జీవించడం అసాధ్యమైందన్నారు. అదేవిధంగా నెలనెలా జీతాలు సమయానికి,చెల్లించకపోవడం వల్ల సిబ్బంది అప్పుల పాలవుతున్నారని, ఇది వారి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేకపోవడం, శాశ్వతీకరణ చేయకపోవడం, ఆరోగ్య బీమా మరియు ఇతర సంక్షేమ పథకాల లాభాలు అందకపోవడం కూడా అన్యాయమని,విమర్శించారు. పాఠశాల విద్యా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ కార్మికులకు గౌరవప్రదమైన వేతనం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని మహేష్ తెలిపారు. కాబట్టి వెంటనే జీతాలను పెంచి, ప్రతి నెలా సమయానికి చెల్లింపులు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఇందులో యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీరంగ మిడ్ డే మీల్స్ వర్కర్, స్కూల్ ఆయా సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్ నగర్ టైలర్ కాలనీలో మంచినీటి రోడ్లు వీధి దీపాలుసమస్య





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల పట్టణంలోని వైయస్సార్ నగర్ పరిధిలో ఉన్న టైలర్ కాలనీలో ప్రాథమిక సౌకర్యాల కొరతతో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో సరైన రోడ్లు లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, వీధి దీపాలు లేకపోవడం, మంచినీటి సౌకర్యం అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు ఎన్నేళ్లుగానో కొనసాగుతున్నాయని వారు చెబుతున్నారు. ప్రభుత్వాలు మారినా తమ కాలనీ పరిస్థితి మాత్రం మారలేదని, ప్రతి ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు వచ్చి హామీలు ఇచ్చి వెళ్లిపోతారని కానీ ఆ హామీలు అమలు కాలేదని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రత్యేకంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని, వర్షపు నీరు ఇళ్లలోకి చేరి పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డ్రైనేజీ లేకపోవడం వల్ల చెత్తనీరు నిల్వ ఉండి దుర్వాసనతో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి తమ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని టైలర్ కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.ద

# వజ్రప్రహార్ కార్యక్రమం భాగంగా సంగాల లో సమావేశం నిర్వహించిన ఎస్ ఐ

**సి బెళగల్ పల్లెవెలుగు ఫిబ్రవరి 22**



ఆదివారం సంగాల గ్రామంలో మహిళలపై నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం మరియు ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమం భాగంగా సమావేశం నిర్వహించిన ఎస్సై వేణుగోపాల్ రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఇంట్లో, పాఠశాలల్లో, పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించడంలో సమాజం బాధ్యత తీసుకోవాలని సూచించారు. మహిళలు ఎదుర్కొనే వేధింపులు, గృహహింస, మోసం, సైబర్ నేరాలు తదితర విషయాల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రామస్థులు అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసులకు సహకరించాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా పోలీసులను సంప్రదించాలని, మహిళల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోమవారం కర్నూలు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

## కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో వీరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఘన నివాళి

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



తెలుగు నేల గర్వించదగ్గ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు, బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన వీరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ ఉయ్యాల వాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి , ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ మాట్లాడుతూ.... బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా 1846 సంవత్సరంలో జరిగిన తిరుగుబాటుకు నాయకత్వం వహించిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన తొలి వీరులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఒకరని పేర్కొన్నారు.యువత దేశభక్తి, త్యాగం, నిబద్ధత వంటి విలువలను అలవర్చుకోవాలని, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు, ఆర్ ఎస్సైలు, ఎఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ కొరకు పకాడి సురేష్ రూ. 5016/-విరాళం అందజేత

**వెల్దండ ఫిబ్రవరి 22 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక :**



బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో విగ్రహ ఆవిష్కరణకు అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా చల్లపల్లి గ్రామానికి చెందిన పకాడీ సురేష్ /శ్రీ వెంకటయ్య గారు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కొరకు చందా రూ.5016/-రూపాయలు విరాళం కమిటీ సభ్యులు కొమ్ము రవి, పడాల పర్వతాలు, కొమ్ము పర్వతాల గార్ల ఆధ్వర్యంలో తనే మొదటి చందాను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు, మరియు గ్రామ యువకులు సురేష్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. నిత్యజీవితంలో మనం ఎన్నో రకాల ఖర్చులు చేస్తూ ఉంటాం.. మానవజాతి మునగడకు.. సమాజంలో ప్రతి మనిషి గౌరవంగా, తలెత్తుకు తిరుగేలా, తన కుటుంబాన్ని మొత్తాన్ని వదులుకొని, భారతదేశంలో వేల సంవత్సరాలుగా అణిచివేతకు గురైన ప్రజలే తన కుటుంబం అనుకొని నిరంతరం ప్రజల కొరకు తన రక్తాన్నంత ధారవోశిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తన వంతుగా సహకరించినందుకు సంతోషంగా ఉందన్నారు.

## కర్నూలు నగరపాలకలో స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి వర్ధంతి వేడుకలు

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. ఆదివారం ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి వర్ధంతి సందర్భంగా వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో ఉయ్యాలవాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. 1857 తిరుగుబాటు కంటే ముందే బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించిన తొలి వీరుడిగా ఉయ్యాలవాడ



నరసింహారెడ్డి చరిత్రలో నిలిచారని తెలిపారు. ఆయన త్యాగం, దేశభక్తి, ఆత్మగౌరవ పోరాటం భారత స్వాతంత్ర్య చరిత్రలో చిరస్మరణీయమని, యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని



మేనేజర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జిఎం శ్రీకాంత్, సిబ్బంది జగదీష్, పరుశురాం, సుబ్రహ్మణ్యం, రాజేష్, నవీన్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమం లేనిది ఏ హక్కు సాదించలేం



**కీసరలో వైభవంగా 211వ వారం జ్ఞానమాల కార్యక్రమం**

**ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఉద్యమకారుడు, జాతీయ గౌడ సంఘం నాయకులు వనందాస్ లక్ష్మీనారాయణ గౌడ్**

**కీసర: పల్లె వెలుగు**

ఉద్యమం చేయకుండా భూ ప్రపంచంలో ఎలాంటి హక్కులు సాదించలేమని తెలంగాణ ఉద్యమకారుడు, జాతీయ గౌడ సంఘం నాయకులు, మాజీ టిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వనందాస్ లక్ష్మి నారాయణ గౌడ్ పేర్కొన్నారు. కీసర మండల అంబెద్కర్ సంఘం అధ్వర్యంలో 211వ వారం జ్ఞానమాల కార్యక్రమం వైభవంగా జరిగింది. మండల అంబెద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ కమిటీ సభ్యులు ముఖ్య అతిధి తెలంగాణ



ఉద్యమకారుడు వనందాస్ లక్ష్మి నారాయణ గౌడ్ కి అంబెద్కర్ చిత్రపటంకు జ్ఞాపికగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా చేసిన పోరాటం చేసిన ఉద్యమకారులను కీసర మండల అంబెద్కర్ సంఘం గుర్తించినందుకు గర్వంగా ఉందన్నారు. ఉద్యమాలకు పురిటిగడ్డ కీసర మండలం ఇక్కడ మొదలు పెట్టిన ఏ ఉద్యమమైన లక్ష్యం సాధించిందని అలాంటి కీసరలో మరో ఉద్యమం జ్ఞానమాలతో మొదలైందన్నారు. పార్టీల జెండాల కింద పనిచెస్తూనే యువత నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రత్యేక రాష్ట్ర స్థాయి సాధన కోసం చేసిన 14ఏండ్ల పోరాట సందర్భాలను సభవేదిక ద్వారా పంచుకున్నారు. కార్యక్రమంలో మండల అంబెద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు పులిపాక తిరుపతి,



కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శి సుమన్ బన్నీ, ముఖ్య సలహాదారులు చినింగని ఆనంద్ రావు, మంగళపురి వెంకట్ రెడ్డి, రాగుల రమేష్ ముదిరాజ్, కీసర అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ తుడుం బాల్ రాజ్, మొరుగు క్రాంతి కుమార్, కీసర బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, కీసర కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు జూపల్లి రవీందర్, మండల కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి హనుమంత రెడ్డి, కీసర మాజీ వార్డు సభ్యులు శీలం మల్లేష్, చిర్యాల్ అంబెద్కర్ సంఘం నాయకులు బత్తుల బాల కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు బుడిగే జగన్, నిజం ఛానల్ రిపోర్టర్ బాల కృష్ణ పలువురు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సన్మానం



**కేసముద్రం, ఫిబ్రవరి 22(నంది పత్రిక):**

మున్నూరుకాపులు రాజకీయాల్లో రాణించాలని మండల మున్నూరుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు చందా గోపి అన్నారు. ఆదివారం కేసముద్రం మున్సిపల్ పరిధిలోని అమీనాపురం ఎం.కె.కన్వన్షన్ లో మున్నూరుకాపు సంక్షేమ సంఘ 23వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇటీవల కేసముద్రం మండల పరిధిలోని స్థానిక సంస్థలు, పురపాలక ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించిన ప్రజా ప్రతినిధులను సంఘ బాధ్యులంతా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చందా గోపి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా



మున్నూరుకాపులు రాజకీయాల్లో రాణించాలని, ఆ మేరకు మనమంతా వారికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక, పురపాలక ఎన్నికల్లో విజయం సాధించిన కేసముద్రం మున్సిపాలిటీ 11వార్డు కౌన్సిలర్ ఆగె రాము, అయ్యగారిపల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్, ఉపసర్పంచ్ కొంతం జ్యోతి వెంకన్న, చిన్నముప్పారం సర్పంచ్ రాయిలి భవాని శేఖర్, తాళ్లపూసపల్లి ఉప సర్పంచ్ బండారు దేవేంద్ర, అన్నారం గ్రామ సర్పంచ్ బండి పృధ్వీరాజ్ తదితరులను శాలువాతో సన్మానించి, మెమెంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కముటం స్వామి, కోశాధికారి సింగంశెట్టి ఏకాంతం, వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల



సుధాకర్, గౌరవ సలహాదారులు తుంపిళ్ల శ్రీనివాస్, దామరకొండ ప్రవీణ్ కుమార్, గుంజపొడుగు కొమ్మాలు, గనె యాదగిరి, మున్నూరుకాపు కుల సంఘం అధ్యక్షులు కముటం శ్రీనివాస్, సాంకేతిక విభాగం అధ్యక్షులు పిన్ని రాము, ఉపాధ్యక్షులు పాల శ్రీనివాస్, సుందర్ వెంకన్న, నూకల వెంకటేశ్వర్లు, కముటం పెద్దస్వామి, సహాయ కార్యదర్శులు లక్కాకుల సత్యనారాయణ, మామిడి శోభన్ బాబు, కముటం శ్రీధర్, ప్రచార కార్యదర్శులు తోట నాగయ్య, ఆరుద్రపు శ్రీనివాస్, గుంజపొడుగు శ్రీనివాస్, దలువాయి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కొంతం శ్రీను, రావుల వెంకటేశ్వర్లు, గుండు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై నేరాల నియంత్రణ అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై

**సి.బెళగల్ పల్లెవెలుగు ఫిబ్రవరి 22**



ఆదివారం సుంకేసుల గ్రామంలో గూడూరు పోలీస్ స్టేషన్ కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్ రాజకుల అయ్యప్ప అధ్వర్యంలో ప్రజా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన, భూ వివాదాల విషయంలో చట్టపరమైన పరిష్కార మార్గాలు అనే అంశాలపై గ్రామ ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజకుల్లయప్ప మాట్లాడుతూ, మహిళలపై నేరాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, బాధితులకు పోలీస్ శాఖ నుంచి పూర్తిస్థాయి సహాయం అందించబడుతుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుత హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# అపరిశుభ్రంగా ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు





**దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు..**

**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సచివాలయం-1, రైతు సేవా, అంగన్వాడీ కేంద్రాల వద్ద పరిసరాలు పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా మారాయి. ప్రతీ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు కలెక్టర్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నా అధికారులు తూతూ మంత్రంగా కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామంలో దోమలతో రోగాల బారిన పడుతున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల నివారణపై దృష్టి సారించడం లేదనే విమర్శలు గుప్పిస్తున్నారు.చీకటి పడితే చాలు ,ఏ వార్డుకి వెళ్ళినా దోమల మోత వినిపిస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు,అధికారులు స్పందించి, ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# దిబ్బనకల్ గ్రామంలో 15 లక్షల వ్యయంతో నిర్మించిన తాగునీటి సంపు ప్రారంభం





**ఆదోని (పల్లె వెలుగు):**

మండల పరిధిలోని దిబ్బనకల్ గ్రామంలో దశాబ్దాలుగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి అడుగు పడింది. సుమారు 15 లక్షల రూపాయల సాధారణ నిధులతో నూతనంగా నిర్మించిన తాగునీటి సంపును ఆదివారం గ్రామ సర్పంచ్ పెద్దలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మన్న చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెద్దలక్ష్మి మరియు లక్ష్మన్న మాట్లాడుతూ "గత 40 ఏళ్లుగా మా గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. గతంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు సహకారంతో గ్రామంలో తాగునీటి ఎద్దడి కొంతమేర తీరింది. ప్రస్తుతం నిర్మించిన ఈ సంపు ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించడమే మా లక్ష్యం. ఆదోని నియోజకవర్గంలోనే దిబ్బనకల్ గ్రామం తెలుగుదేశం పార్టీకి'కంచుకోట'గా పేరు తెచ్చుకోవడం మాకు ఎంతో గర్వకారణం." అని తెలిపారు.ఎమ్మెల్యే సహకారంతో మరిన్నిప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి సహకారం గ్రామాభివృద్ధికి అన్ని విధాలా అందుతోందని వారు పేర్కొన్నారు. గ్రామంలో వంద శాతం ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసేందుకు మరో 40 లక్షల రూపాయల నిధులు అవసరమని, త్వరలోనే ఎమ్మెల్యే కలిసి నిధులు మంజూరు చేయాలని కోరనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి (గ్రాణా) బాబు, మాజీ సర్పంచ్ వలమన్న, మల్లప్ప రెడ్డి, టీడీపీ నాయకులు పెద్ద వెంకటేశు, చిన్న వెంకటేష్, వీరేష్, రంగన్న, ఎర్రప్ప, ఎమ్మార్పీఎస్ నాయకులు హుసేని, సోమశేఖర్, అదెప్ప, విద్యా కమిటీ చైర్మన్ అయ్యల్లి, తలారి వెంకటేశు, మేస్త్రి పెద్దవలమన్న మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మాన్వి దేవేంద్రప్ప



**నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.**



**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి మల్లప్ప (అన్న) కుమారుడి వివాహ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేదికపై వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం మల్లప్పతో స్నేహపూర్వకంగా ముచ్చటించి, నియోజకవర్గంలో రాజకీయ, సామాజిక పరిస్థితులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా పలువురు జనసేన నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెట్టేకల్ టిడిపి సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మహానంది వసతి గృహాల నిర్మాణానికి రూ. 65 లక్షల విరాళం



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల వసతుల కోసం నిర్మిస్తున్న 55 గదుల నిర్మాణానికి ఎన్ఆర్ఐ రూ. 65 లక్షల చెక్కును ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డికి అందజేశారు. ఆదివారం హైదరాబాద్ లోని యల్లారెడ్డిగూడకు చెందిన ఎన్ఆర్ఐ వడ్లమూడి సరోజినీ తన తల్లిదండ్రులైన దివంగత వీరమాచినేని వీరరాఘవయ్య, నాగభూషణమ్మల జ్ఞాపకార్థం రూ.125 కోట్ల విరాళం అందజేయడానికి గతంలోనే అంగీకారం తెలిపారు. ఈ క్రమంలోనే తొలివిడుతగా రూ. 65 లక్షల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఈవో శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధు, సీనియర్ అసిస్టెంట్ జగదీష్,ఉప ప్రధాన అర్చకుడు శివ శంకరయ్య శర్మ, ముఖ్య అర్చకుడు మాణిక్య శర్మ, అర్చకుడు మణికంఠశర్మలు వేదాశీర్వాదంచేయగా అధికారులు సత్కరించి అభినందించారు.

# కేంద్ర మంత్రి కుమార స్వామిని కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమార స్వామిని ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్నూలు ఎయిర్పోర్టు కి చేరుకున్న మంత్రిని కలిసి స్వాగతం పలికారు...అనంతరం ఆయనను శాలువాతో సత్కరించిన ఎంపీ నాగరాజు, శ్రీ మల్లికార్జున భ్రమరాంబ స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు... ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు కు సహకరించాలని కేంద్ర మంత్రి కుమార స్వామిని ఎంపీ నాగరాజు కోరారు...

# మోటార్ సైకిల్ పైనుంచి పడి ఒకరికి తీవ్ర గాయాలు.

**రుద్రవరం.పల్లె వెలుగు :**

మోటార్ సైకిల్ అదుపుతప్పి కింద పడడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు మండలంలోని చందలూరు గ్రామానికి చెందిన కిరణ్ అనే వ్యక్తి ఆదివారం మోటార్ సైకిల్ పై గ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో మోటర్ సైకిల్ అదుపుతప్పి కింద పడడంతో మోటార్ సైకిల్ పై ఉన్న అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి అన్నారు. దీంతో అతన్ని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తము రుద్రవరం 108 వాహనం ద్వారా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు.

# 167 జాతీయ రహదారి సమీపంలో గ్రామాలకు రోడ్డు మార్గం ఏర్పాటు చేయండి,

**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల**



నంద్యాల జిల్లా గడివేముల మండలం నూతనంగా 167 రహదారి పనులు చేపడుతున్న వస్తున్న వార్తలు గురించి నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి కరిమద్దెల, చిందుకూరు 7.5 కిలోమీటర్ల దూరం, కరిమద్దెల గ్రామం నుంచి తిరుపాడు ఎనిమిది కిలోమీటర్లు ఉన్నందున మా చుట్టుపక్కల గ్రామాల దగ్గరలో 167వ జాతీయ రహదారి వెళ్తున్నందున మా గ్రామాలకు జాతీయ రహదారి నుండి గాలేరు నది ఒడ్డు పైన నిర్మించి కనెక్టివిటీ కల్పించాలని కోరుతూ మరియు మా గ్రామాలకు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన నుండి రహదారులు కల్పించాలని కారిమద్దెల, గడిగరేవుల, చిందుకూరు,తిరుపాడు, అన్ని గ్రామాలకు సౌకర్యం కల్పించవలసిందిగా జిల్లా అధికారులకు తెలియపరుస్తున్నాము అని చుట్టుపక్కల గ్రామాలు తోపాటు విన్నవిస్తున్న విన్నపం.

## రెడ్డి సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక



కేసముద్రం, ఫిబ్రవరి 22

:కేసముద్రం మండల రెడ్డి సేవా సంఘం నూతన అధ్యక్షునిగా బీరం గోపాల్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా పోలేపల్లి చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పోలేపల్లి సంజీవరెడ్డి, సహాయ కార్యదర్శిగా మిరియాల యాకూబ్ రెడ్డి, కోశాధికారిగా మారం సమ్మిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గంట బాలకృష్ణ రెడ్డి, గంజి శ్రీనివాస్ రెడ్డి, వేం పుల్లారెడ్డి, గౌరవ సలహాదారులుగా అంబటి మహేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షునిగా కరివేదుల కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## భూక్య మంగు కుటుంబానికి అండగా రంగాపురం గ్రామ నాయకులు



కేసముద్రం, ఫిబ్రవరి 22

:రంగాపురం గ్రామానికి చెందిన భూక్య మంగు ఇటీవల స్వర్గస్థులవగా ఆదివారం నిర్వహించిన మంగు దశదిన కర్మ సందర్భంగా గ్రామ నాయకులు మంగు నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో, మంగు కుటుంబ సభ్యులకు ఖర్చుల నిమిత్తం నాయకులు అందరూ కలిసి రూ.10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంగు మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, శోకసప్త కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కందునూరి మహేష్, బొట్టు రమేష్, భూక్య లింగ్యా, భూక్య వీరన్న, భూక్య కరుణాకర్, జాటోత్ రాజేందర్, మాలోత్ విజయ్ తదితరులు పాల్గొని మంగు కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## గిర్ని తండాలో ఉచిత వైద్య శిబిరం




కేసముద్రం, ఫిబ్రవరి 22

:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని గిర్ని తండాలో మహబూబాబాద్ శ్రీరాం హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ ప్రవీణ్ నాయక్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వంద మంది గిరిజనులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు ప్రాథమిక వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ఇలాంటి శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ బానోతు విజయ, బద్రు, బానోతు కిషన్, హనుమలు పాల్గొని శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించారు. వైద్య శిబిరంలో స్థానిక గిరిజనులకు సుమారు వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.

## అవిముక్తేశ్వరానంద సరస్వతిపై ఫోక్సో కేసు

**యుపి ప్రత్యేక కోర్టు ఆదేశం**

**మైనర్ బాలికలపై స్వామి అత్యాచారయత్నం**

పల్లె వెలుగు దినపత్రిక:

ప్రయాగ్‌రాజ్ : ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రముఖ స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతిపై పోక్సో కేసు నమోదు చేయాలని ప్రయాగ్‌రాజ్ ప్రత్యేక కోర్టు యుపి పోలీసులను ఆదేశించింది. గత నెలలో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మాఘ మేళా సందర్భంగా నిందితుడు తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఇద్దరు బాలికలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# సంతానం లేని దంపతులకు శుభవార్త చెప్పిన ఆళ్లగడ్డ డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి హాస్పిటల్







**కర్నూలు ఆదిత్య టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ద్వారా ఉచిత వైద్య శిబిరం**

ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 22 పల్లె వెలుగు

ఆళ్లగడ్డ పట్టణంలోని డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి హాస్పిటల్ (శివమ్మ హాస్పిటల్) నందు ఆదివారం సంతానం లేని దంపతుల కోసం ఉచిత మెగా వైద్య శిబిరంను ప్రత్యేకంగా నిర్వహించారు. కర్నూలు లోని ఆదిత్య టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ సౌజన్య హాస్పిటల్ కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ తిరుపాల్ రెడ్డి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అనీషా, డాక్టర్ శివ నాగేశ్వరమ్మ, వెంకటసుబ్బారెడ్డి ఆసుపత్రి ఎం.డి డాక్టర్ నరసింహారెడ్డి పాల్గొని దంపతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యవేక్షకులు డాక్టర్ కే. తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు లేరని చింత ఇక వలదని తెలిపారు. సరైన శాస్త్రీయ పద్ధతి చికిత్స ద్వారా సంతానాన్ని పొందే అవకాశం తమ ఆసుపత్రి ద్వారా కల్పిస్తామన్నారు. దాదాపుగా 15 సంవత్సరాల నుండి ఆళ్లగడ్డలో మూడు నెలలకు ఒకసారి ఈ హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు . తమ వద్ద దగ్గర ట్రీట్మెంట్ చేయించుకున్న వారందరికీ సంతాన భాగ్యం కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి డాక్టర్ సారెడ్డి నరసింహారెడ్డి, డాక్టర్ యశ్వంత్ రెడ్డి, డాక్టర్ శివమ్మ, డా.హనీషా రెడ్డి, దాదాపుగా ఆళ్లగడ్డ చుట్టుపక్కల ప్రాంతాల వారు50 మంది పేషెంట్లు పాల్గొన్నారు.

# మంత్రాలయం రాఘవేంద్రుని సేవలో కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి

మొదటి పేజీ తరువాయి

మంత్రికి శ్రీమఠం ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్లు శ్రీనివాసరావు, వెంకటేష్ జ్యోషి తదితర అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కుమారస్వామి గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆ తర్వాత రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవంలో పాల్గొన్న ఆయన, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక వేడుకలను తిలకించారు.

ఆధ్యాత్మిక చైతన్యం అవసరం: కుమారస్వామి

యోగీంద్ర సభామండపంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, రాఘవేంద్రస్వామి మహిమలు అపారమని, సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంలో మంత్రాలయ మఠం విశేష కృషి చేస్తోందని కొనియాడారు. మఠం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు.

రాఘవేంద్ర అనుగ్రహ ప్రశస్తి ప్రదానం. ఈ



సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థ స్వామిజీ చేతుల మీదుగా కేంద్ర మంత్రి కుమారస్వామికి, భారత మాజీ క్రికెటర్ వెంకటేష్ ప్రసాద్‌కు 'రాఘవేంద్ర అనుగ్రహ ప్రశస్తి' అవార్డును ప్రదానం చేశారు. వారిని శేషవస్త్రం, ఫలమంత్రాక్షతలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, డి.ఎస్.పి. భార్గవి, తహసీల్దార్ రమాదేవి, శ్రీమఠం అధికారులు పతి ఆచార్, నరసింహమూర్తి, కౌశిక్ ఆచార్ మరియు





పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ను ఆహ్వానించిన వడ్డెర సంఘం నాయకులు**

**వడ్డెర సంగం సీనియర్ నాయకులు లంక సుబ్బరాయుడు**

బేతంచెర్ల ( పల్లెవెలుగు)ఫిబ్రవరి 22 :--

నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలము వడ్డెర సంఘం నాయకులు కలిసి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర రావుకు శనివారం పొద్దుపోయిన తర్వాత ఆహ్వానం పలికారు. అనంతరం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఛైర్మెన్ మల్లె ఈశ్వర రావును పూల మాలతో సత్కరంచారు. ఈ సందర్భంగా వడ్డెర సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు లంకా సుబ్బరాయుడు, సంపంగి చిన్నరాజు, చల్ల వెంకట్రాముడు, ఆలకుంట్ల మధులు మాట్లాడుతూ దేశంలో సుమారు 15 రాష్ట్రాలలో వడ్డెర్లు ఎస్సిలుగా, ఎస్టి లుగా ఉన్నారు. మన రాష్ట్రంలో కూడా స్వాతంత్ర్య అనంతరం వడ్డెర్లు ఎస్టి లుగా ఉండేవారని అన్నారు.కొన్ని దశాబ్దాల క్రితం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సర్వేల పేరుతో, వడ్డెర్లను ఎస్ టి జాబితా నుండి తొలగించి "బిసి -ఎ"జాబితాలో చేర్చిందన్నారు. ఎస్టీ రిజర్వేషన్ కోల్పోయిన వడ్డెర్లు, ఈ మార్పు వల్ల,విద్యకు, ఉపాధికి, ఉద్యోగాలకు దూరమై, కదు పేదరికంతో,అనేక సమస్యల వలయంలో బ్రతుకు తున్నారు. కనుక వడ్డెర్ల జీవితాలు బాగు పడాలంటే, వడ్డెర్లను తిరిగి ఎస్టి జాబితాలో చేర్చుటకు ముఖ్య మంత్రితో చర్చించి, వడ్డెర జాతికి న్యాయం చేయాలని, అలాగే వడ్డెర కార్పొరేషన్ నిధుల ద్వారా వడ్డెర్లకు ఆర్థిక తోడ్పాటు అందివ్వాలని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర రావును కోరారు. చైర్మన్ శ్వర రావు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి, మన వడ్డెర జాతిని ఎస్టీ జాబితాలో చేర్చుటకు తన వంతు కృషి చేస్తానని



హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వడ్డెర కార్పొరేషన్ డైరక్టర్లు తమ్మి సెట్టి రమాదేవి, జరిపేటి మహాలక్ష్మి, కర్నూలు జిల్లా సీనియర్ వడ్డెర సంఘం నాయకులు,మాజీ డైరక్టర్ జరపటి తిరుపాలు బాబు,జాతీయ వడ్డెర సంక్షేమ సంఘం (యువజన) ప్రధాన కార్యదర్శి చల్ల అనుదీప్ కుమార్, ప్రజా సంఘం నాయకులు వైబి వెంకటేశ్వర్లు, హెచ్ఁొట్టాల వల్లెపు వెంకటేశ్వర్లు, వడ్డెర్లు పాల్గొన్నారు.

# సీటు బెల్టు మా కోసం కాదు.. మీ కోసం

వెల్దండ ఫిబ్రవరి 22 ప్రతినిధి రామాంజనేయులు పల్లె వెలుగు దినపత్రిక:

వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని, సీటు బెల్టు మా కోసం కాదు మీకోసం మీ కుటుంబ సభ్యులకు సీటు బెల్టు పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని కల్వకుర్తి సీఐ నాగార్జున వాహనదారులకు సూచించారు. వెల్దండ మండలం కొట్ర తండా ప్రధాన కూడలిలో ఆదివారం ఆయన వాహనాలను తనిఖీ చేశారు. కారులో వెళ్లేవారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకుని బైకులను నడపాలని సూచించారు. సీటు బెల్టు, హెల్మెట్ ఉంటే ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలతో బయటపడే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు.



# అందని సాగునీరు బీటలు వారుతున్న పొలాలు





**ఆందోళనలో చందలూరు రైతులు**

**రుద్రవరం.పల్లె వెలుగు :**

తెలుగు గంగా 20వ ఉప ప్రధాన కాలువకు సాగునీరు పారకపోవడంతో చందలూరు గ్రామ సమీపంలో దాదాపు 300 ఎకరాలు వరి పంట దెబ్బతినింది. నీరు పారించేందుకు కాలువపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. కనీసం కాలువ నుంచి ఎంత దూరం పారుతుంది ఎక్కడ అడ్డంకులు ఉన్నాయి అనేవి ఏవి పరిశీలించకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. మండల పరిధిలోని చందలూరుకు గ్రామ సమీపంలో చెరువు ఉంది. అలాగే తెలుగు గంగ ప్రధాన కాలువ నుంచి రుద్రవరం ఆర్ కొత్తపల్లి గ్రామాల మీదుగా చెరువు వరకు 20వ ఉపకాలవ ఏర్పాటు చేశారు. ఈ కాల్వ మరియు చెరువు పరిధిలోని రబీ సీజన్ కింద రైతులు వందలాది ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. ప్రస్తుతము పంట కీలక దశలో ఉంది. గత కొద్దిరోజులుగా 20వ బ్లాకు ఉపకాలవ నుంచి. సాగునీరు పారకపోవడంతో వరి పంట ఎండు ముఖం పట్టింది. అలాగే ఎండల తీవ్రతకు పొలాలు బీటలు వాడుతున్నాయి ఈ సమయంలో సాగునీరు అందకపోతే పెట్టిన పెట్టుబడులన్నీ రాక పూర్తిగా అప్పుల్లో కూరుకు పోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఈ సమస్య పై కాలువ ఏఈ శిరీష రెడ్డి ని వివరణ కోరగా ప్రధాన కాలువ నుంచి 20వ ఉపకాలవకు. 12 సెంటీమీటర్ల మేర నీరు విడుదల చేశామని ఆ నీరు పారుతోందని అయితే చందలూరు వరకు నీరు వెళ్లడం లేదన్న విషయం తమ దృష్టికి రాలేదని అన్నారు. వెంటనే పరిశీలించి ఆ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి అనుమతితో 20 ఉపకాలవకు సాగు నీరు అదనంగా విడుదల చేయించి రైతులకు అందేలా చూస్తామని తెలిపారు.

# కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు కొరుకు జరుగు నిరసన నిరవధిక దీక్షల్లో పాల్గొనండి

**రుద్రవరం.పల్లె వెలుగు:**

నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఫిబ్రవరి నెల 23, 24 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ పథకం అమలు కొరకు జరుగుతున్న 36 గంటల నిరసన నిరవధిక దీక్షలో మండలంలోని కౌలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి. రామ చంద్రుడు, రుద్రవరం మండల కార్యదర్శి టి.గురెడ్డి కోరారు. జిల్లాలో రోజురోజుకు కౌలు రైతుల సంఖ్య విపరీతంగా పెరుగుతున్నది. సొంత రైతులతో సమానంగా పంటలుపండించే కౌలు రైతులు రోజు రోజుకి అప్పుల భారం పెరిగిపోయి, ఆత్మహత్యలు చేసుకునే వారి సంఖ్య పెరుగుతున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించి విధానాల వల్ల విపరీతంగా పెరిగిన వ్యవసాయ పెట్టుబడులు, అమలు కానటువంటి మద్దతు ధరలు వీటికి తోడు అరకొర అమలవుతున్న ప్రభుత్వ పథకాలు కౌలు రైతులకు దక్కకపోవడం మూలంగా కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంట రుణం, పంట నష్టపరిహారం, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు మొత్తం సొంత రైతుకు మాత్రమే అందే విధంగా చట్టాలు రూపొందించడం



వల్ల కౌలు రైతులకు ఎలాంటి పథకాలు దక్కడం లేదు. ఎన్నికల అవసరాల నిమిత్తం అధికార మరియు ప్రతిపక్ష పార్టీలన్నీ సమగ్రంగా కౌలు రైతు చట్టం తీసుకువస్తామని, కౌలు గుర్తింపు కార్డులు ఇస్తామని అంటారు. రుణాలు అందిస్తామని, ప్రభుత్వ పథకాలు వర్తింప చేస్తామని మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకున్న తరువాత కౌలు రైతుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండు దఫాలుగా అన్నదాత సుఖీభవ నిధుల్ని రైతులకు వేసిన ఒక్క కౌలు రైతుకు కూడా ఒక నయా పైసా పెట్టుబడి సహాయం ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. గత జగన్ ప్రభుత్వం కౌలు రైతులకు సమగ్రమైన చట్టం చేయలేదు. మమ్మల్ని అధికారంలోకి తీసుకువస్తే అన్ని రకాలుగా కౌలు రైతులను ఆదుకుంటామని మాయ మాటలు చెప్పిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం కౌలు రైతులను నమ్మించి మోసం చేస్తుందన్నారు. ఇప్పటికే జిల్లాలో దేవాలయ ,ధర్మాదాయ, వక్ఫ్ భూములు, రైతుల సొంత భూములు ముందస్తు కౌలు చెల్లించి సాగు చేసుకున్న రైతులకు కనీస పెట్టుబడులకు సరిపడ దిగుబడి రాక, తమకు ఉన్న కొద్దిపాటి పొలాన్ని మరియు తమ భార్య పిల్లలకు ఉన్న బంగారు ఆభరణాలను ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకు లలో మరియు ప్రైవేట్ ఫైనాన్స్ దారుల వద్ద అధిక వడ్డీలతో అప్పులు తీర్చి తీర్చలేక, అప్పుల భారంతో, అవమానంతో బ్రతకలేక ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల భార్య పిల్లలు కుటుంబ సభ్యులు దిక్కులేని వారి గా ఉంటూ, ఆర్థికంగా చాలా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు కౌలు రైతుల పట్ల కనికరం చూపాలని, వారికి సొంత రైతుల మాదిరి అన్ని ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలని, పెట్టుబడి సహాయం వెంటనే ఒకే విడతలో కౌలురైతుల అకౌంట్లో వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున మండలంలోని కౌలు రైతులందరూ 23 24వ తేదీలలో జరిగే దీక్షలో రాజకీయాలకతీతంగా పాల్గొనాలని రైతులను కోరుతూ రుద్రవరం మండలంలోని గ్రామాల్లో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు.

# గ్రామంలో శాంతిభద్రతకు విఘాతం కలిగిస్తే పోలీసు వారి శిక్షలకు అర్హులవుతారు




**గడివేముల ఎస్సై సీసీ నాగార్జున రెడ్డి.**

**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల**

నంద్యాల జిల్లా గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి ప్రజల రక్షణ వారి భద్రత ప్రధాన లక్ష్యంగా మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ భాగంగా పెసరవాయి గ్రామ ప్రజల రక్షణ వారి భద్రతకు భరోసా కల్పించేందుకు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో నంద్యాల సబ్ డివిజన్ గడివేముల పోలీస్ స్టేషన్ అధికారి వారి సిబ్బంది గ్రామం లో నేటి తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ ఆపరేషన్ లో సరైన ధ్రువపత్రాలు లేని 5 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలను ముందస్తుగా అరికట్టి ప్రజల రక్షణ వారి భద్రతకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించడం మాత్రమే కాకుండా ప్రతి ప్రాంతంలో పోలీసుల సాహిత్యం సుస్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించవచ్చునని లక్ష్యంతో ఈ సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు మరియు నేర చరిత్ర గలవారి ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగిందని, రౌడీషీటర్లకు నేరచరిత్ర గల వారికి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. నంబర్ ప్లేట్ లేని వాహనాలు, సరైన ధ్రువపత్రాలు లేని



మోటార్ సైకిల్ ను తనిఖీ చేసి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, చిన్నారులపై జరిగే నేరాలు, బాల్యవివాహాలు మరియు నిఘా కెమెరాల ప్రాధాన్యత మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఐదో తరగతి ప్రవేశ పరీక్ష



**వెల్దండ ఫిబ్రవరి 22 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక:**

వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలో గల కల్వకుర్తి ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఆదివారం ఉదయం 11 గంటలకు నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఐదో తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించామని, ఈ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని పాఠశాల ప్రిన్సిపల్ సుమన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెంటర్ కోడ్: 262308, ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు గాను మొత్తం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 324 మంది కాగా.. 298 మంది విద్యార్థులు హాజరయ్యారని, మిగతా 26 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, ప్రవేశ పరీక్షకు మొత్తం 91.97 శాతం విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్షా నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే చేపట్టామని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా స్థానిక ఎస్సై కురుమూర్తి భద్రతా చర్యలు తీసుకున్నారని తెలిపారు.

## 167 జాతీయ రహదారి సమీపంలో గ్రామాలకు రోడ్డు మార్గం ఏర్పాటు చేయండి

**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల**

నంద్యాల జిల్లా గడివేముల మండలం నూతనంగా 167 రహదారి పనులు చేపడుతున్న వస్తున్న వార్తలు గురించి నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి కరిమద్దెల, చిందుకూరు 7.5 కిలోమీటర్ల దూరం, కరిమద్దెల గ్రామం నుంచి తిరుపాడు ఎనిమిది కిలోమీటర్లు ఉన్నందున మా చుట్టుపక్కల గ్రామాల దగ్గరలో 167వ జాతీయ రహదారి వెళ్తున్నందున మా గ్రామాలకు జాతీయ రహదారి నుండి గాలేరు నది ఒడ్డు పైన నిర్మించి కనెక్టివిటీ కల్పించాలని కోరుతూ మరియు మా గ్రామాలకు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన నుండి రహదారులు కల్పించాలని కారిమద్దెల, గడిగరేవుల, చిందుకూరు,తిరుపాడు, అన్ని గ్రామాలకు సౌకర్యం కల్పించవలసిందిగా జిల్లా అధికారులకు తెలియపరుస్తున్నాము అని చుట్టుపక్కల గ్రామాలు తోపాటు విన్నవిస్తున్న విన్నపం.

## బద్వేల్ లో అంబేద్కర్ నూతన విగ్రహ ప్రతిష్ఠ

**బద్వేల్, ఫిబ్రవరి 22 (పల్లె వెలుగు )**



బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్డులో ఉన్న పాత అంబేద్కర్ విగ్రహం స్థానంలో భారీ నూతన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట ఆదివారం సాయంత్రం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు విరివిగా పాల్గొన్నారు. త్వరలో విగ్రహం ప్రారంభోత్సవం ఉంటుందని అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు తెలిపారు.?

## వరల్డ్‌కప్‌లో బిగ్ అప్‌సెట్..నాకౌట్‌లో టీమిండియాకు షాకిచ్చిన సఫారీలు..!



పొట్టి ప్రపంచకప్‌లో అజేయంగా దూసుకెళ్తున్న భారత జట్టుకు దక్షిణాఫ్రికా షాకిచ్చింది. ఏకపక్ష పోరులో టీమిండియాను ఒత్తిడిలో పడేసి.. 76 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇరుజట్లు ఇన్నింగ్స్ ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డాయి. కానీ, డేవిడ్ మిల్లర్(63), డెవాల్డ్ బ్రెవిస్(45)ల మెరుపులతో కోలుకున్న ప్రొటీస్ మ్యాచ్‌ను తమ చేతుల్లోకి తీసుకుంది.. ఆపై పేసర్ల విజృంభణతో అజేయ భారత్‌కు ఓటమిని రుచి చూపించింది. భారీ ఛేదనలో టాపార్డర్ కుప్పకూలగా.. ఆపద్బాంధవుడు సూర్యకుమార్ యాదవ్(18) సైతం తేలిపోయాడు. శివం దూబే(43) ఒంటరిపోరాటం చేసినా అది సరిపోలేదు. ఐసీసీ ఈవెంట్లలో ఒత్తిడికి లోనయ్యే దక్షిణాఫ్రికా పొట్టి ప్రపంచకప్‌లో మాత్రం చెలరేగిపోతోంది. గ్రూప్ డీ నుంచి టాపర్‌గా సూపర్ 8కు దూసుకొచ్చిన సఫారీ టీమ్.. తొలి మ్యాచ్‌లో ఫేవరెట్ భారత్‌ను ఓడించింది. 188 పరుగుల చేదనలో టీమిండియాను కార్బిన్ బాష్(2-12), మార్కో యాన్సెన్(4-22)లు దెబ్బకొట్టారు. తొలి ఓవర్లోనే ఓపెనర్ ఇషాన్ కిషన్(0)ను ఎడెన్ మర్క్‌రమ్ ఔట్ చేయగా.. యాన్సెన్ తొలి బంతి ఎడ్జ్ తీసుకోగా తిలక్ వర్మ(1) వికెట్ కీపర్ డికాక్ చేతికి చిక్కాడు.

## మొయినాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలి

-మంత్రి పొన్నం ప్రభాకర్

-ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో నూతన పాలకవర్గం మర్యాదపూర్వక భేటీ

-చైర్మన్ సోనియా దర్శన్, వైస్ చైర్మన్ రాజ్ ముదిరాజ్‌కు అభినందనలు

-ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలనే దిశానిర్దేశం



పల్లె వెలుగు దినపత్రిక

మొయినాబాద్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మొయినాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో నూతన పాలకవర్గానికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ సోనియా దర్శన్, వైస్ చైర్మన్ రాజ్ ముదిరాజ్‌లను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంతో మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు పదవిని అధికారంగా కాకుండా బాధ్యతగా భావించాలని మంత్రి హితవు పలికారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడం ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. మొయినాబాద్ మున్సిపాలిటీని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలని నూతన పాలకవర్గానికి మంత్రి దిశానిర్దేశం చేశారు.

## ఒగ్గు కథ వైభవాన్ని ప్రపంచానికి చాటే "గాడ్స్ ఇన్ ది వాయిస్" టీజర్ ఆవిష్కరణ

-తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఘనంగా ప్రారంభం

-తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే కల్చర్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న డాక్యుమెంటరీ

-దర్శకుడు డాక్టర్ జి. కుమారస్వామి, మూవీ టీమ్‌కు అభినందనలు

పల్లె వెలుగు దినపత్రిక



తెలంగాణ జాగృతి కార్యాలయంలో డాక్టర్ జి. కుమారస్వామి దర్శకత్వంలో రూపొందుతున్న "గాడ్స్ ఇన్ ది వాయిస్" డాక్యుమెంటరీ కల్చర్ ఫిల్మ్ టీజర్‌ను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. తెలంగాణ సాంప్రదాయ కళారూపమైన ఒగ్గు కథను ప్రపంచ వేదికపై ప్రతిష్టాత్మకంగా నిలబెట్టే ప్రయత్నంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కల్వకుంట్ల కవిత, తెలంగాణ ఆత్మను, సంప్రదాయాలను, ఆధ్యాత్మిక మూలాలను ప్రతిబింబించేలా ఈ డాక్యుమెంటరీ రూపొందించబడిందని తెలిపారు. ఒగ్గు కథ వంటి పౌరాణిక–జానపద కళారూపం కేవలం వినోదం మాత్రమే కాదని, అది తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. అలాంటి కళారూపాన్ని ఆధునిక మాధ్యమం ద్వారా ప్రపంచానికి చాటే ప్రయత్నం ప్రశంసనీయం అని అభిప్రాయపడ్డారు. డాక్టర్ జి. కుమారస్వామి ఈ ప్రాజెక్టును అత్యంత అంకితభావంతో రూపొందిస్తున్నారని, తెలంగాణ సంస్కృతి పరిరక్షణకు ఇది ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. డాక్యుమెంటరీని అద్భుతంగా తెరకెక్కిస్తున్న దర్శకుడితో పాటు మూవీ టీమ్ మొత్తాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రతినిధులు, కళారంగ ప్రముఖులు, సాంస్కృతిక కార్యకర్తలు పాల్గొన్నారు. "గాడ్స్ ఇన్ ది వాయిస్" డాక్యుమెంటరీ తెలంగాణ జానపద సంపదను అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేసే మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.

## నారంశెట్టికి 'కావ్యశ్రీ' పురస్కారం

పల్లె వెలుగు దినపత్రిక




అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ కవుల సంఘం, ప్రపంచ కవుల వేదిక, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సంస్కృతి సమితి సంయుక్తంగా శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రపంచ తెలుగు కవుల మహాసభల్లో పార్వతీపురం పట్టణానికి చెందిన ప్రముఖ బాలసాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వరరావుకు 'కావ్యశ్రీ' పురస్కారం ప్రదానం చేశారు. నారంశెట్టి చేస్తున్న కృషిని గుర్తించి కావ్యశ్రీ పురస్కారానికి ఎంపిక చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో పురస్కార ప్రత్యేక అతిథిగా నారంశెట్టి హాజరు కావడంపై పట్టణానికి చెందిన సాహితీవేత్తలు హర్షం వ్యక్తంచేశారు.

## మున్నూరుకాపు ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సన్మానం







కేసముద్రం, ఫిబ్రవరి 22

మున్నూరుకాపులు రాజకీయాల్లో రాణించాలని మండల మున్నూరుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు చందా గోపి అన్నారు. ఆదివారం కేసముద్రం మున్సిపల్ పరిధిలోని అమీనాపురం ఎం.కె.కన్వెన్షన్ లో మున్నూరుకాపు సంక్షేమ సంఘ 23వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇటీవల కేసముద్రం మండల పరిధిలోని స్థానిక సంస్థలు, పురపాలక ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించిన ప్రజా ప్రతినిధులను సంఘ బాధ్యులంతా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చందా గోపి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మున్నూరుకాపులు రాజకీయాల్లో రాణించాలని, ఆ మేరకు మనమంతా వారికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక, పురపాలక ఎన్నికల్లో విజయం సాధించిన కేసముద్రం మున్సిపాలిటీ 11వార్డు కౌన్సిలర్ ఆగె రాము, అయ్యగారిపల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్, ఉపసర్పంచ్ కొంతం జ్యోతి వెంకన్న, చిన్నముప్పారం సర్పంచ్ రాయిలి భవాని శేఖర్, తాళ్లపూసపల్లి ఉప సర్పంచ్ బండారు దేవేంద్ర, అన్నారం గ్రామ సర్పంచ్ బండి పృథ్వీరాజ్ తదితరులను శాలువాతో సన్మానించి, మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కముటం స్వామి, కోశాధికారి సింగంశెట్టి ఏకాంతం, వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల సుధాకర్, గౌరవ సలహాదారులు తుంపిళ్ల శ్రీనివాస్, దామరకొండ ప్రవీణ్ కుమార్, గుంజపొడుగు కొమ్మాలు, గనె యాదగిరి, మున్నూరుకాపు కుల సంఘం అధ్యక్షులు కముటం శ్రీనివాస్, సాంకేతిక విభాగం అధ్యక్షులు పిన్ని రాము, ఉపాధ్యక్షులు పాల శ్రీనివాస్, సుందర్ వెంకన్న, నూకల వెంకటేశ్వర్లు, కముటం పెద్దస్వామి, సహాయ కార్యదర్శులు లక్కాకుల సత్యనారాయణ, మామిడి శోభన్ బాబు, కముటం శ్రీధర్, ప్రచార కార్యదర్శులు తోట నాగయ్య, ఆరుద్రపు శ్రీనివాస్, గుంజపొడుగు శ్రీనివాస్, దలువాయి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కొంతం శ్రీను, రావుల వెంకటేశ్వర్లు, గుండు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో శాంతిభద్రతకు విఘాతం కలిగిస్తే పోలీసు వారి శిక్షలకు అర్హులవుతారు







గడివేముల ఎస్సై సీసీ నాగార్జున రెడ్డి.

పల్లె వెలుగు దినపత్రిక గడివేముల

నంద్యాల జిల్లా గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి ప్రజల రక్షణ వారి భద్రత ప్రధాన లక్ష్యంగా మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ భాగంగా పెసరవాయి గ్రామ ప్రజల రక్షణ వారి భద్రతకు భరోసా కల్పించేందుకు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో నంద్యాల సబ్ డివిజన్ గడివేముల పోలీస్ స్టేషన్ అధికారి వారి సిబ్బంది గ్రామం లో నేటి తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ ఆపరేషన్ లో సరైన ధ్రువపత్రాలు లేని 5 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలను ముందస్తుగా అరికట్టి ప్రజల రక్షణ వారి భద్రతకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించడం మాత్రమే కాకుండా ప్రతి ప్రాంతంలో పోలీసుల సాహిత్యం సుస్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించవచ్చునని లక్ష్యంతో ఈ సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు మరియు నేర చరిత్ర గలవారి ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగిందని, రౌడీషీటర్లకు నేరచరిత్ర గల వారికి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. నంబర్ ప్లేట్ లేని వాహనాలు, సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిల్ ను తనిఖీ చేసి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, చిన్నారులపై జరిగే నేరాలు, బాల్యవివాహాలు మరియు నిఘా కెమెరాల ప్రాధాన్యత మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలపైనీటి హక్కులో రాజీలేదు

- గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిస్తాం
- తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం
- దేవాదుల ఎత్తిపోతల పథకంపై స్థల పరిశీలన, సమగ్ర సమీక్ష
- రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం



పల్లె వెలుగు దినపత్రిక

గోదావరి నదీ జలాల వినియోగం, వాటిపై తలెత్తిన వివాదాలు, ప్రాజెక్టుల నిర్మాణం వంటి అన్ని అంశాలపై శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో సమగ్రంగా ఒకరోజు చర్చ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుతామని పునరుద్ఘాటించారు. నీటి హక్కుల విషయంలో అనవసర గందరగోళం సృష్టించవద్దని సూచించారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం పంప్ హౌస్‌ను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. ఇంజనీర్లతో మాట్లాడి ప్రాజెక్టు పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. దేవాదుల ఇంటేక్ పాయింట్ వద్ద మోటార్లను పరిశీలించిన అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయడానికి నిధుల సమీకరణపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిపారు. నీటి వివాదాల విషయంలో మొదట రెండు రాష్ట్రాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం, నదీ పరిపాలన బోర్డులు, ట్రిబ్యునళ్లు, సుప్రీంకోర్టు వరకు వెళ్లేందుకు సిద్ధమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నికర, మిగులు, వరద జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకుంటామని తెలిపారు. గత పదేళ్లలో ప్రాజెక్టుల నిర్లక్ష్యం వల్ల నష్టపోయామని, ఇకపై అలాంటి పరిస్థితి రానివ్వబోమని అన్నారు. రాష్ట్రంపై అప్పుల భారం ఉన్నప్పటికీ వచ్చే రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు తెలంగాణ ప్రజల ఆస్తి అని, వాటిని పునరుద్ధరించి ప్రజలకు ఉపయోగపడేలా చేస్తామని చెప్పారు. గోదావరి ప్రాజెక్టులను పూర్తి చేసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.నీటి వివాదాల విషయంలో మొదట రెండు రాష్ట్రాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం, నదీ పరిపాలన బోర్డులు, ట్రిబ్యునళ్లు, సుప్రీంకోర్టు వరకు వెళ్లేందుకు సిద్ధమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నికర, మిగులు, వరద జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకుంటామని తెలిపారు. గత పదేళ్లలో ప్రాజెక్టుల నిర్లక్ష్యం వల్ల నష్టపోయామని, ఇకపై అలాంటి పరిస్థితి రానివ్వబోమని అన్నారు. రాష్ట్రంపై అప్పుల భారం ఉన్నప్పటికీ వచ్చే రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మేడిగడ్డ, అన్నారం, ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం పంప్ హౌస్‌ను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. ఇంజనీర్లతో మాట్లాడి ప్రాజెక్టు పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. దేవాదుల ఇంటేక్ పాయింట్ వద్ద మోటార్లను పరిశీలించిన అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయడానికి నిధుల సమీకరణపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిపారు.సుందిళ్ల బ్యారేజీలు తెలంగాణ ప్రజల ఆస్తి అని, వాటిని పునరుద్ధరించి ప్రజలకు ఉపయోగపడేలా చేస్తామని చెప్పారు.

# కుమ్మెర ఘటనపై తీన్మార్ మల్లన్న ఆగ్రహం

- బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటింపు
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు రాజీనామా చేయాలని డిమాండ్
- న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరిక



పల్లె వెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా రజక సోదరులపై జరిగిన దాడిలో ఓ పసికందు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికార పార్టీ నేతలు స్పందించకపోవడం, బాధిత కుటుంబానికి న్యాయం చేయడంలో విఫలమవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రజల ముందుకు వచ్చి సమాధానం చెప్పాలని, అవసరమైతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణ భద్రతను కాపాడలేని నాయకత్వానికి పదవుల్లో ఉండే హక్కు లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తీన్మార్ మల్లన్న, పార్టీ తరఫున రూ. 2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఇది తక్షణ ఉపశమనం మాత్రమేనని, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చిన్నారి మృతితో ఏర్పడిన లోటు ఎప్పటికీ నిండదని, కానీ న్యాయం జరిగే వరకు పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బాధితులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఆయన, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్‌ఐఆర్ నమోదు విధానంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ డీఎస్పీతో వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. అనంతరం కాలినడకన కుమ్మెర గ్రామానికి వెళ్లి చిన్నారి సమాధి వద్ద నివాళులు అర్పించారు. నిందితులు తాళాలు వేసి పరారైనట్లు పేర్కొంటూ, ఎక్కడ ఉన్నా చట్టం ముందు నిలబెట్టే వరకు వెనక్కి తగ్గబోమని హెచ్చరించారు. కులం పేరుతో జరుగుతున్న దాడులు ఆగాలని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వార్డుల్లో తిరగండి.. సమస్యలు తీర్చండి

- మంత్రి పొంగులేటి కౌన్సిలర్లకు గట్టి హెచ్చరిక
- వారానికి ఐదు రోజులు ప్రజల్లో ఉండాలనే ఆదేశం
- ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని స్పష్టం
- నూతన చైర్‌పర్సన్ అనిత బాధ్యతల స్వీకారం



పల్లె వెలుగు దినపత్రిక

ఎన్నికల వరకే రాజకీయాలు పరిమితమని, గెలిచిన తర్వాత ప్రజాసేవే లక్ష్యంగా పని చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు స్పష్టం చేశారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కౌన్సిలర్లకు కఠిన దిశానిర్దేశం చేశారు. ప్రతి కౌన్సిలర్ వారానికి ఐదు రోజులు, రోజుకు కనీసం రెండు గంటలు తమ వార్డుల్లో పర్యటించాలని ఆదేశించారు. కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా ప్రజల మధ్య ఉండాలని సూచించారు. "ప్రతి పనికి నిధులు అవసరం లేదు. మీరు బాధ్యతగా తిరిగితేనే అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడుతుంది" అని వ్యాఖ్యానించారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మంత్రి ప్రకటించారు. తాగునీటి సమస్యలు, మురికినీటి నిల్వ, నాలాల కబ్జాలు వంటి అంశాలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదిహేను రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి ప్రతి వార్డు సమస్యపై కౌన్సిలర్లు పూర్తి అవగాహనతో ఉండాలని హెచ్చరించారు. అనంతరం సత్యనారాయణపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గాజులపల్లెలో భారీ అగ్నిప్రమాదం







మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్ట నుంచి మహాదేవపురం గ్రామానికి వెళ్లే దారిలోని బిస్కెట్ తయారీ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఆదివారం రాత్రి 9:30 గంటల సమయంలో విద్యుత్ ఘాతంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. మంటలు ఎగిసి పడుతుండటాన్ని గమనించిన స్థానికులు మంటలను ఆర్పేందుకు శక్తికిమించి ప్రయత్నించారు. వెంటనే స్థానికులు నంద్యాల అగ్నిమాపకశాఖ సిబ్బంది సమాచారం అందజేయడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. ఈ ఘటనలో పలురకాల యంత్రాలు, బిస్కెట్లు తయారు చేసేందుకు ఉపయోగించే పలు రకాల పదార్థాలు, విద్యుత్ పరికరాలు కాలి పోయాయని తెలిపారు. ఈ అగ్నిప్రమాదంలో రూ. లక్షల్లో నష్టం వాటిల్లిందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

## -డాక్టర్ రామ్మూర్తి యాదవ్



పల్లె వెలుగు దినపత్రిక

విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ప్రముఖ వైద్యులు 18 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గాయత్రి నర్సింగ్ హోమ్ లో ఇటీవల కరాటే లో రాణించిన సుమన్ షాటో ఖాన్ డు అకాడమీ విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు. కరాటే ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థి దశ నుండే శారీరక దారుఢ్యానికి ఉపయోగపడే కరాటే వంటి వాటితో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఊర గాయత్రి రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలకు కరాటే ఎంతో అవసరం అని గుర్తు చేశారు. కరాటే లో రాణించి జిల్లాకు రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో గుర్తింపు తేవాలని విద్యార్థులకు సూచించారు. మత్తు మాదకద్రవ్యాలు వంటి దూరంగా ఉంటూ విద్యార్థులు సమాజాభివృద్ధికి దోహదపడాలన్నారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ జెవి రమణ విద్యార్థులు పాల్గొన్నారు.నూతన కౌన్సిలర్ ఎన్నికైన రామ్మూర్తి ని సన్మానించిన విద్యార్థులు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జిల్లా కేంద్రంలోని18 వ వార్డు నుండి డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ ను సుమన్ షో టో ఖాన్ న్ డు అకాడమీ కరాటే విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలకు కరాటే ఎంతో అవసరం అని గుర్తు చేశారు. కరాటే లో రాణించి జిల్లాకు రాష్ట్రస్థాయిలో దూరంగా ఉంటూ విద్యార్థులు సమాజాభివృద్ధికి దోహదపడాలన్నారు. జెవి రమణ విద్యార్థులు పాల్గొన్నారు.నూతన కౌన్సిలర్ ఎన్నికైన రామ్మూర్తి ని సన్మానించిన విద్యార్థులు శాలువాలతో పుష్పకచాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# రామచందర్ రావు అరెస్ట్ అప్రజాస్వామికం: ఈటెల రాజేందర్

- సంఘీభావం తెలపడం నేరమా? అని ప్రశ్న
- హౌస్ అరెస్టులపై తీవ్ర ఖండన
- ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపణ



పల్లె వెలుగు దినపత్రిక

కామారెడ్డికి వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావును అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య అని ఎంపీ ఈటెల రాజేందర్ మండిపడ్డారు. సొంత పార్టీ ఎమ్మెల్యేకు సంఘీభావం తెలపడానికి వెళ్లడమే నేరమా అని ప్రశ్నించారు. హౌస్ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి చర్యలతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసిన పాలనను ప్రజలు ఎలా తిప్పికొట్టారో గుర్తుచేశారు. అదే విధానాలను ఇప్పుడు ప్రభుత్వం అనుసరిస్తోందని విమర్శించారు. అధికార పార్టీ నేతలు గుండాయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే దాడులను ప్రోత్సహిస్తోందని అన్నారు. సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న బీజేపీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజలు తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రభుత్వం తన చర్యలపై పునరాలోచించాలని ఈటెల రాజేందర్ సూచించారు.

# పట్టణాభివృద్ధికి కట్టుబడి పనిచేయాలి

-మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన సత్తుపల్లి, కల్లూరు ప్రజాప్రతినిధులు
-నూతన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు అభినందనలు
-ఖమ్మం క్యాంపు కార్యాలయంలో భేటీ



పల్లె వెలుగు దినపత్రిక

నూతనంగా ఎన్నికైన సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆదివారం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని, పట్టణాల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని మంత్రి సూచించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించి విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే పట్టణాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని మంత్రి తెలిపారు. ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలను సమర్థంగా అమలు చేసి ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో వారం పాటు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన

రోడ్డు ప్రమాదాల నిర్మూలనే లక్ష్యం. ఎస్పీ నరసింహ



పల్లె వెలుగు దినపత్రిక

ప్రజల ప్రాణ భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని సోమవారం నుండి జిల్లాలో వారం రోజుల పాటు రెండవ దశ అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి నరసింహ తెలిపినారు. రోడ్డు ప్రమాదాలను నిర్మూలించడం, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరడం, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.


పల్లె వెలుగు

సోమవారం 23/02/2026

# తెలుగు రాష్ట్రాల్లో పరివార్ పాచికలు

పల్లె వెలుగు ఫిబ్రవరి 22

విదియనాడు కనిపించని చంద్రుడు తదియనాడు తానే కనిపిస్తాడన్నట్టు తయారైంది తెలుగు రాష్ట్రాల్లో మత రాజకీయాల పరిస్థితి. టిడిపి, జనసేన, వైసిపి తో సహా ఇందులో భాగమవుతున్నాయి. బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల యుద్ధంలోనూ మతతత్వ వ్యతిరేకత ఎజెండా లోంచి మాయమై బిజెపి, మజ్లిస్‌లు కాలూనుతున్నాయి. తమ తమ స్థానిక ఆధిపత్యాల కోసం ఈ పార్టీలు పోటీలు పడుతుంటే పిట్ట పోరు పిట్ట పోరు పిల్లి తీర్చినట్టు బిజెపి, ఆరెస్సెస్‌లు పట్టు పెంచుకోవడానికి సమాలోచనలు చేస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాల కోసం ప్రత్యేకంగా ఆలయాలు, కుల మతాలు, ఆహారాలు, సినిమాలు, మీడియా, పండగలు దేన్నీ వదిలిపెట్టడం లేదని ఇటీవల చాలా ఉదంతాలు హెచ్చరిస్తున్నాయి. వామపక్షాలు అనవసరంగా బిజెపి మాట తీసుకొస్తున్నాయనే మాటలు ఎంత అనాలోచితమో ఈ సందర్భాలు స్పష్టం చేస్తాయి. ప్రతిష్టాత్మక జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ నుంచి హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం వరకూ దేశ వ్యాపితంగా అనేక చోట్ల అగ్గి రాజేసిన విద్వేష రాజకీయం ఇప్పుడు ఆంధ్రా యూనివర్సిటీలోనూ ప్రత్యక్షమైంది. అంతర్జాతీయ స్థాయి నౌకాదళ విన్యాసాలు జరుగుతున్నప్పుడే కుహనా జాతీయవాదం సనాతన మతవాదం మేళవించిన ఆరెస్సెస్ కవాతు తలపెట్టడం యాదృచ్ఛికమేమీ కాదు. ఎస్ఎఫ్ఐ వంటి విద్యార్థి సంఘాలు కమ్యూనిస్టు పార్టీలూ కుట్ర పన్నాయని ఆరోపించడం మరింత దారుణం. దీనికి ముందే ప్రసిద్ధ మేడారం జాతరలో సంప్రదాయకంగా కోవా బన్ను అమ్మే చిరు ముస్లిం వ్యాపారులపై నిందలు వేసి దాడులు చేశారు. అనివార్య పరిస్థితులలో మంత్రి లోకేశ్, జనసేన ఎంఎల్‌సి నాగబాబు వంటి వారు కూడా దీన్ని ఖండించవలసి వచ్చిందిగానీ వెనక వున్న మతతత్వ పోకడలను మాత్రం వారు అసలు ప్రస్తావించలేదు. పైగా సోషల్ మీడియాలో ఈ దాడిని సమర్థిస్తూ రకరకాల వ్యక్తులు వ్యాఖ్యలు పెట్టారు. ఇదే తరుణంలో హైదరాబాద్ గణేష్ ఉత్సవ సమితి సభలోనూ ఇదే ధోరణి శ్రుతిమించింది. ఇళ్లలో రిపేర్లు, చిన్న చిన్న పనులు చేసి పెట్టేవారంతా అన్య మతస్తులేనని ద్వేష వాక్కులు వినిపించాయి. సభలో మాట్లాడిన పూజారులతో సహా విదేశీయులను తరిమి కొట్టాలని రెచ్చిపోయారు. షరామామూలుగా మునిసిపల్ ఎన్నికల్లోనూ బిజెపి నేతలు కేంద్ర మంత్రులతో సహా విద్వేష వ్యాఖ్యలే చేశారు. ఫలితాల్లోనూ ఆ ప్రభావం కొన్ని చోట్ల కనిపించింది. బిజెపి అనుకున్న స్థాయిలో విజయాలు సాధించకపోయినా కరీంనగర్ కార్పొరేషన్ కైవశం చేసుకుంది. బిఆర్ఎస్ అక్కడ తటస్థ వైఖరి తీసుకుంది. బైంసాలో మజ్లిస్ తిరుగుబాటు అభ్యర్థులు అందరి మద్దతుతో పీఠమెక్కారు. కొత్తగూడెంలో సిపిఐ మేయర్ ఎన్నికవడం మాత్రం వామపక్ష శక్తులకు సంతోషం కలిగించింది. అదే సమయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు బిజెపితో చేతులు కలిపినట్టు రాష్ట్ర వ్యాపితంగా పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి తప్ప దాన్ని నిరోధించడమే కీలక సూత్రంగా పెట్టుకోలేదు. దేశమంతటా ఈ విషయంలో కాంగ్రెస్‌లో కనిపించే ఊగిసలాట, లక్ష్యశుద్ధి లేకపోవడం వారు పాలించే తెలంగాణలోనూ ప్రత్యక్షమైంది. బిఆర్ఎస్‌పైనా గతంలోనే అలాంటి ఆరోపణలున్నాయి.లడ్డూ టు పుడ్డు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలోనూ అంతకంతకూ బిజెపి సనాతన జపం ఎక్కువ కావడం ఈ కాలంలో కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. పైగా ప్రధాని మోడీని మెప్పించడం కోసం పాలక కూటమి ప్రధాన ప్రతిపక్షం పోటీ పడుతున్న పరిస్థితి. తాజా బడ్జెట్‌లోనూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మోడీ నాయకత్వాన్ని, రాష్ట్రానికి చేసిన సహాయాన్ని పదేపదే కీర్తించడం అందరూ గమనించారు. కేంద్ర బడ్జెట్‌లో రాజధానితో సహా ఏ అంశంలోనూ రావలసింది రాలేదనే వాస్తవాన్ని కప్పిపెట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు పొగడ్తలు గుప్పించారు. స్వయంగా సనాతన జపంలో మునిగితేలే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అయితే అచ్చంగా అదే పనిలో వున్నారు. రాజకీయ అవసరాల కోసం మాత్రమేగాక ఒక వ్యూహంగానూ మతపరమైన అంశాలపై రభస ఈ కాలంలో పెరిగింది. తిరుపతి లడ్డూ నెయ్యి కల్తీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోగా పరస్పరం ఆరోపణలతో మతాల వారీగా పార్టీల పరంగా చిచ్చు రగిలిస్తూనే వున్నారు. ఈ కాలమంతటా తిరుపతి పాలక మండలిలో కొనసాగుతున్న బిజెపి తనకేమీ సంబంధం లేనట్టు వ్యవహరిస్తూ అక్కడ పట్టు కాపాడుకోవడంలో నిమగ్నమైంది. నిజానికి ఈ రెండు ప్రభుత్వాల హయాంలోనూ కొండపై తిష్ట వేసింది హిందూత్వ సంస్థలూ మతాల లాబీయిస్టులే. వ్యాపార కార్పొరేట్ బ్యూరోక్రాట్ల పట్టు కూడా అదే స్థాయిలో సాగుతున్నది. మతం చుట్టూ తిరిగిన ఈ వివాదం ఇప్పుడు హెరిటేజ్ కంపెనీకి సంబంధం వుందనే విధంగా వైసిపి ఆరోపిస్తుంటే ఆ కంపెనీ అధికారిక వైఖరినే ప్రభుత్వం కూడా వినిపిస్తున్నది. పరువు నష్టం నోటీసులు, కంపెనీ పద్ధతుల్లో వారు ఖండించుకోవలసింది కాస్త అధికారిక విధానంగా మారినట్టు అగుపిస్తున్నది. ఈ క్రమంలో వైసిపి, టిడిపి, జనసేన తామే అసలైన భక్తి ప్రపత్తులు గలవారమని చాటుకోవడానికి ప్రయత్నిస్తూ అదే చర్చ చుట్టూ రాష్ట్రాన్ని తిప్పుతున్నాయి. వైసిపి నేతలు వెంకన్న ఫోటోలతో సభకు రావడం, దానిపై ప్రభుత్వ పక్షం విరుచుకుపడటం ఇందులో భాగమే. తిరుపతికి పరిమితమైన ఈ వివాదం కాస్త ఇటీవల అన్ని క్షేత్రాలలోనూ ప్రసాదాలకు విస్తరింపచేస్తూ మతపరమైన ఆందోళన రెచ్చగొట్టడానికి తంటాలు పడుతున్నారు. అంతర్వేది, రామతీర్థం వంటి చోట్ల జరిగిన దురదృష్టకర ఘటనలతో ఎన్నికల ముందు ఈ శక్తులు చిచ్చు రాజేసేందుకు రాజకీయం నడిపాయని మర్చిపోలేము. అదే తొక్కిసలాట ఘటనలు, మరణాల వంటి వాటి తర్వాత కూడా పాలనా యంత్రాంగం పటిష్టత కోసం పెద్దగా కేంద్రీకరించింది లేదు. వారి నిజమైన లక్ష్యం ఏమిటో దీన్నిబట్టే తెలుస్తుంది. అన్ని వేదికలపైనా. ప్రత్యక్ష రాజకీయాలలోనేగాక కళా సాంస్కృతిక సామాజిక రంగాల్లోనూ ఈ మతతత్వ భావజాలం తిరోగామి ధోరణలు ఇటీవల పెరుగుతున్నాయి. సినిమా రంగ ప్రముఖుడైన విజయేంద్ర ప్రసాద్‌కు రాజ్యసభ సభ్యత్వం ఇప్పించారు. పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టాక కూడా సినిమా రంగంలోనూ ఆ భావజాలం జొప్పించే దిశలో సాగుతున్నారు. నాగ్ అశ్విన్ కల్కి, రాబోయే రాజమౌళి చిత్రం కూడా వారణాసి చుట్టూ తిరగడం యాదృచ్ఛికం కాదు. ఆ మాటకొస్తే మోడీ యోగి ఆదిత్యనాథ్‌లతో సహా కీలక నేతలంతా మోసిన 'ది కాశ్మీర్ ఫైల్స్' వంటి చిత్రాలు తీసిన నిర్మాత హైదరాబాదీ కావడం గమనించదగింది. గతంలో హోంమంత్రి అమిత్‌షా వచ్చి ఎన్టీఆర్ వంటి వారిని కలసి వెళితే ఇప్పుడు స్వయంగా ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ పర్యటన సందర్భంలో తెలుగు సినిమా ప్రముఖులతో మంతనాలు జరిపి వెళ్లారు. చెన్నై కన్నా హైదరాబాద్‌నే తమ తరహా సనాతన భావజాల చిత్రాలకు సరైన కేంద్రంగా పరివార్ భావిస్తున్నది. మీడియా సంస్థల్లో అధిక భాగం బిజెపితో ప్రత్యక్ష సంబంధం నెరుపుతున్నాయి. రిపబ్లిక్ టీవీ అర్ణబ్ గోస్వామి ఈ మధ్యనే వచ్చి వెళ్లారు. సినిమా వేడుకల్లోనూ వేదికల్లోనూ మహిళలపైన ఇష్టానుసారం మాట్లాడటం, మతపరమైన సంకేతాలు వదలడం పరిపాటి అవుతున్నది. ద్వితీయ శ్రేణి సినీ జీవులు కొందరు అచ్చంగా ఇదే వీడియోల విడుదలలో వుంటున్నారు. ఇటీవలి కాలంలో పుస్తకాల ప్రచురణలోకీ ప్రవేశించారు. ఉదాహరణకు 'అయోధ్య చేరిన కృష్ణ' వంటి పుస్తకాలు విస్తారంగా అమ్ముడవుతున్నాయని చెబుతున్నారు గాని అవి కూడా అటూ ఇటూ తిరిగి ఈ భావజాలం దిశలోనే వుంటున్నాయి. మార్కెట్ హంగామా మతభావాలు రంగరించి అంగరంగ వైభోగంగా వేడుకలు జరపడం నిత్యకృత్యమైంది. ఇటీవలి కాలంలో ఈ తరహా ఛానళ్లు, సోషల్ మీడియా, ప్రవచనాలు విస్తారంగా తీసుకొస్తున్నారు. ప్రాంతీయ పార్టీల నేతలతో పాటు కేంద్ర నేతలు వీటిలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రోద్బలమివ్వడం గమనించవచ్చు. మత పరమైన కోణాలు చాలక ఈ మధ్యన హిందూ మతంలోనే శైవ వైష్ణవ వివాదాలు కూడా ముందుకు తేవడానికి చినజియర్ స్వామి మాటలు కారణమైనాయి. నిజానికి మతతత్వంతో పాటు కులతత్వాలు కూడా ప్రజ్వలింపచేసే పోకడలు పెరుగుతున్నాయి. ఏ కులాన్ని తాము ప్రధానంగా తీసుకోవాలనే దానిపైనా బిజెపికి అంచనాలున్నాయి. విభజన రాజకీయాల అనివార్య పర్యవసానమిది. తాజాగా అంబేద్కర్‌కు సంబంధించిన ఒక సంస్మరణ కార్యక్రమంలో విజయేంద్ర ప్రసాద్ దళితుల పట్ల తమ పెద్దలు వ్యవహరించిన తీరుకు క్షమాపణలు చెబుతున్నానని అనడం ప్రచారంలోకి వస్తున్నది. ఒకవైపున సనాతనం పేరిట వర్ణవ్యవస్థను కొనసాగిస్తూ మరోవైపున పశ్చాత్తాపం, ప్రాయశ్చితం వంటివి ప్రకటించడం దేశమంతటా పరివార్ అనుసరిస్తున్న వ్యూహంలో భాగమే. ఇదే రచయిత రాసిన 'బాహుబలి'లో కట్టప్ప పాత్ర చూస్తే వర్ణ వ్యవస్థ పట్ల, వారిని బానిసలుగా ఉపయోగించుకోవడం పట్ల సనాతన దృష్టి కనిపిస్తుంది. 1938లో మాలపిల్ల, 1939లో మళ్లీ



పెళ్లి, రైతుబిడ్డ వంటి చిత్రాలు అందించిన తెలుగు సినిమాకు సాంకేతిక జిలుగుల చాటున సామాజిక తిరోగమనం ఇది. ఈ తతంగం మొత్తం యువతను లక్ష్యంగా చేసుకుని సాగడం మరింత తీవ్రమైన విషయం. ప్రాపకం కోసం పోటీలో ప్రమాదం. సినిమాల నుంచి మళ్లీ రాజకీయాల లోకి వస్తే టిడిపి, వైసిపి, జనసేనల మధ్య బిజెపి పెద్దలు చాలా వ్యూహాత్మకంగా తమ పబ్బం గడుపుకొంటున్నారు. ఒకరిపైకి ఒకరిని ప్రయోగిస్తున్నారు. కూటమిలో మొదట పవన్ కల్యాణ్‌ను, తర్వాత లోకేశ్‌ను ఎక్కువగా చేరదీస్తున్నట్టు కనిపిస్తూ భిన్న సంకేతాలతో తికమక పెడుతున్నారు. మరోవైపున జగన్‌తోనూ సంబంధం వదులుకోబోమనే చెబుతున్నారు. బిఆర్ఎస్ అంతర్గత తగాదాలు, కుటుంబ వివాదాలు, కేసులు, విచారణల మధ్య కొందరిని తమ వైపు తిప్పుకోవడం కోసం పొంచి చూస్తున్నారు. బిజెపి సంస్థాగత వ్యవహారాలు చూసే ఆరెస్సెస్ ప్రతినిధి సంతోష్ చాలా స్పష్టంగానే ఇటీవల ఆదేశాలు ఇచ్చి వెళ్లినట్టు చెబుతున్నారు. ఒకవైపున హిందూత్వంతో రెచ్చగొట్టడం, మరోవైపున దొరికిన అవకాశాలనూ మనుషులనూ చేజిక్కించుకోవడం గతంలో హోంమంత్రి అమిత్‌షా వచ్చి ఎన్టీఆర్ వంటి వారిని కలసి వెళితే ఇప్పుడు స్వయంగా ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ పర్యటన సందర్భంలో తెలుగు సినిమా ప్రముఖులతో మంతనాలు జరిపి వెళ్లారు. చెన్నై కన్నా హైదరాబాద్‌నే తమ తరహా సనాతన భావజాల చిత్రాలకు సరైన కేంద్రంగా పరివార్ భావిస్తున్నది. మీడియా సంస్థల్లో అధిక భాగం బిజెపితో ప్రత్యక్ష సంబంధం నెరుపుతున్నాయి. రిపబ్లిక్ టీవీ అర్ణబ్ గోస్వామి ఈ మధ్యనే వచ్చి వెళ్లారు. సినిమా వేడుకల్లోనూ వేదికల్లోనూ మహిళలపైన ఇష్టానుసారం మాట్లాడటం, మతపరమైన సంకేతాలు వదలడం పరిపాటి అవుతున్నది. ద్వితీయ శ్రేణి సినీ జీవులు కొందరు అచ్చంగా ఇదే వీడియోల విడుదలలో వుంటున్నారు. ఇటీవలి కాలంలో పుస్తకాల ప్రచురణలోకీ ప్రవేశించారు. ఉదాహరణకు 'అయోధ్య చేరిన కృష్ణ' వంటి పుస్తకాలు విస్తారంగా అమ్ముడవుతున్నాయని చెబుతున్నారు గాని అవి కూడా అటూ ఇటూ తిరిగి ఈ భావజాలం దిశలోనే వుంటున్నాయి. మార్కెట్ హంగామా మతభావాలు రంగరించి అంగరంగ వైభోగంగా వేడుకలు జరపడం నిత్యకృత్యమైంది. ఇటీవలి కాలంలో ఈ తరహా ఛానళ్లు, సోషల్ మీడియా, ప్రవచనాలు విస్తారంగా తీసుకొస్తున్నారు. ప్రాంతీయ పార్టీల నేతలతో పాటు కేంద్ర నేతలు వీటిలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రోద్బలమివ్వడం గమనించవచ్చు. మత పరమైన కోణాలు చాలక ఈ మధ్యన హిందూ మతంలోనే శైవ వైష్ణవ వివాదాలు కూడా ముందుకు తేవడానికి చినజియర్ స్వామి మాటలు కారణమైనాయి. నిజానికి మతతత్వంతో పాటు కులతత్వాలు కూడా ప్రజ్వలింపచేసే పోకడలు పెరుగుతున్నాయి. ఏ కులాన్ని తాము ప్రధానంగా తీసుకోవాలనే దానిపైనా బిజెపికి అంచనాలున్నాయి. విభజన రాజకీయాల అనివార్య పర్యవసానమిది. తాజాగా అంబేద్కర్‌కు సంబంధించిన ఒక సంస్మరణ కార్యక్రమంలో విజయేంద్ర ప్రసాద్ దళితుల పట్ల తమ పెద్దలు వ్యవహరించిన తీరుకు క్షమాపణలు చెబుతున్నానని అనడం ప్రచారంలోకి వస్తున్నది. ఒకవైపున సనాతనం పేరిట వర్ణవ్యవస్థను కొనసాగిస్తూ మరోవైపున పశ్చాత్తాపం, ప్రాయశ్చితం వంటివి ప్రకటించడం దేశమంతటా పరివార్ అనుసరిస్తున్న వ్యూహంలో భాగమే.దేనికదే చేసుకుంటూ పోవాలన్నది పరివార్ వ్యూహంగా వుంది. తాత్కాలిక అవసరాలతో వారి ప్రాపకం కోసం పాకులాడుతున్న ప్రాంతీయ పార్టీలు, వ్యాపార మీడియా వర్గాలు దాని దీర్ఘకాలిక ప్రభావం పట్టించుకునే స్థితిలో లేకపోవడమే ఇక్కడ అనర్థకారణం అవుతున్నది. ఇతర పార్టీలను కబళించడం ద్వారా, మత వివాదాలు రగిలించడం ద్వారా తాము ఎదగాలనుకునే బిజెపి తీరుతెన్నులు తెలిసి కూడా వీరు ఆ వలలో చిక్కడం స్వయంకృతాపరాధమే. మరి తెలుగు రాష్ట్రాలు దానికి చెల్లించవలసి వచ్చే మూల్యం ఎంతన్నది ప్రశ్న.

## పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత : మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది



పల్లె వెలుగు ఫిబ్రవరి 22

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.హారదేవ్ సింగ్ జి మహారాజ్ జయంతి సందర్భంగా నిరంకారి మిషన్, మున్సిపాలిటీ ల ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ అమృత్‌లో భాగంగా ఆదివారం స్థానిక మినీ ట్యాంక్‌బండ్ వద్ద స్వచ్ జల్‌స్వచ్ మాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్రాగు నీరు స్వచ్ఛంగా ఉంటేనే ఆరోగ్యం కాపాడబడుతుందని అందుకే ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణ కు పాటుపడాలని కోరారు. స్వచ్ జల్, స్వచ్ మాన్ వంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు.సమాజంలో ప్రజలకు అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరం" అని చెప్పారు.యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా ఇదే రోజున నిరంకారి మిషన్ సేవా కార్యక్రమాలు చేపట్టడం విశేషం అని పేర్కొన్నారు. సూర్యాపేట సంయోజక్ కె సరళ మాట్లాడుతూ, మహారాజ్ చూపిన మార్గంలో మానవతా సేవే ముఖ్యమని, మనసు స్వచ్ఛంగా ఉంటే సమాజం కూడా స్వచ్ఛంగా మారుతుందని తెలిపారు.అందుకే ప్రాజెక్ట్ అమృత్ ద్వారా నీటి వనరుల పరిరక్షణకు కృషి చేస్తున్నాం అని తెలిపారు.ఈ సందర్భంగా సద్దుల చెరువు కట్ట పై చెత్త చెదారం తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో 29 వ వార్డు కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్,ఎన్విర్వాల్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, జవాన్ వేణు, నర్సింహారెడ్డి,ఎం. విద్యాసాగర్, కె. లక్ష్మారెడ్డి, హరీశ్, రాజేశ్, అంజలి, రవి, లక్ష్మీ, నిర్మల, వెంకటేశ్వర్లు తదితరులు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## కరాటేతో ఆత్మ రక్షణతో పాటు శారీర దారుఢ్యం లభిస్తుంది: నివేదిక లక్షాధి

పల్లె వెలుగు ఫిబ్రవరి 22



కరాటే తో ఆత్మరక్షణతో పాటు శారీరక దారుఢ్యం లభిస్తుందని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులు ఇటీవల హైదరాబాదులోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో జరిగిన న్యూ డ్రాగన్ ఫైట్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన షిఫ్ట్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ లో గెలుపొందిన విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కరాటే ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థి దశ నుండే శారీరక దారుఢ్యానికి ఉపయోగపడే కరాటే వంటి వాటితో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అన్నారు.నేటి సమాజంలో బాలికలకు కరాటే ఎంతో అవసరం అని గుర్తు చేశారు. కరాటే లో రాణించి జిల్లాకు రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో గుర్తింపు తేవాలని విద్యార్థులకు సూచించారు. మత్తు మాదకద్రవ్యాలు వంటి దూరంగా ఉంటూ విద్యార్థులు సమాజాభివృద్ధికి దోహదపడాలన్నారు. అనంతరం విజేతలైన అక్షర, అద్రుతి, నాగ రు తిక, రితిక, రిషి కృష్ణ అయాన, వర్షిత్ లు మొదటి బహుమతి గెలుచుకున్నారు. అదేవిధంగా సహస్ర రేణుక రుద్రాక్ష అశ్రుతు, నందు కలుషిత్, నాగర్స్, విహాన్, శివ, ద్వితీయ బహుమతి లో గెలుపొందారు. అదేవిధంగా అక్షియ తృతీయ బహుమతి గెలుపొందారు.కార్యక్రమంలో కరాటే మాస్టర్ జెవి రమణ, ఆర్ సంతోష్ రిషికేష్ అక్షర విద్యార్థులు పాల్గొన్నారు.

## భూసేకరణ పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

- అభివృద్ధి ప్రాజెక్టులకు వేగం పెంచాలని ఆదేశం

పల్లె వెలుగు ఫిబ్రవరి 22

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవోలు, తహసీల్దార్లు, వివిధ శాఖల ఇంజనీర్లతో కలెక్టర్ ఆన్‌లైన్ సమావేశం నిర్వహించారు. సాగునీటి ప్రాజెక్టులు, రైల్వే విస్తరణ పనులు, పరిశ్రమల పార్కుల ఏర్పాటు వంటి కీలక ప్రాజెక్టులకు భూసేకరణ అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. ముఖ్యంగా పరిశ్రమల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com